**చాగంటికి అవమానం జరగలేదు: టీటీడీ**

ప్రముఖ ప్రవచనకర్త, ఏపీ ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావుకు తిరుమలలో అవమానం జరిగిందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారాన్ని టీటీడీ ఖండించింది. దీనిపై టీటీడీ వివరణ ఇచ్చింది. ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి ఈ నెల 16న తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ప్రవచనాలు..ఇచ్చేందుకు డిసెంబర్ 20వ తేదీన ప్రొసీడింగ్స్ ఇచ్చామని టీటీడీ తెలిపింది.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

**తృటిలో చావు నుంచి తప్పించుకుని...**

బంగ్లాదేశ్ లో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో షేక్ హసీనా ఆ దేశ ప్రధాని పదవిని కోల్పోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్ లో ఆశ్రయం పొందుతున్నారు. తాజాగా ఆమె కీలక విషయాలను వెల్లడించారు. గత ఏడాది ఆగస్ట్ లో అవామీ లీగ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయని...

సూర్యాపేట | ఆదివారం | 19-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 337 | పేజీలు: 4 | వెల: రూ.1/-




# రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ...

**- అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు**

హైదరాబాద్,జనవరి18,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందేవరకూ ఈ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు.ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్కులగణన, సామాజిక, ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకారం అర్హుల పేర్లు నమోదు చేసినట్లు మంత్రి తెలిపారు.

**- పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

- కొత్త రేషన్ కార్డులు, తొలగింపుపై తెలంగాణ సర్కారు స్పష్టం
- రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందేవరకు ఈ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుంది
- ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

## ఉండవల్లి చేరుకున్న అమిత్ షా...

- ఏపీ పర్యటనకు వచ్చిన అమిత్ షా
- స్వాగతం పలికిన చంద్రబాబు, పవన్
- అమిత్ షాతో చంద్రబాబు, పవన్ సమావేశం



ఉండవల్లి,జనవరి18,(నిజం చెపుతాం) కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి నేరుగా ఉండవల్లి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు నివాసంలో అమిత్ షాకు విందు ఏర్పాటు చేశారు. అంతకుముందు, అమిత్ షాతో చంద్రబాబు, పవన్ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. చంద్రబాబు ఆతిథ్యమిస్తున్న ఈ విందు కార్యక్రమానికి కూటమి నేతలు కూడా హాజరు కానున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం భారీ ప్యాకేజి ప్రకటించిన మరుసటి రోజే అమిత్ షా రాష్ట్రంలో అడుగుపెట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ

**ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ మృతుల్లో తెలంగాణ మావో అగ్రనేత బడే చొక్కారావు**

- ఈ నెల 16న ఛత్తీస్ గఢ్-తెలంగాణ సరిహద్దులో భారీ ఎన్ కౌంటర్
- 17 మంది నక్సల్స్ మృతి
- మావోయిస్టు పార్టీలో తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా ఉన్న చొక్కారావు
- బడే చొక్కారావు స్వస్థలం ములుగు జిల్లా కాల్వపల్లి



## తెలంగాణలో సింగపూర్ సంస్థ భారీ పెట్టుబడులు

- రాష్ట్రంలో రూ.3,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన సింగపూర్ సంస్థ
- మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కుదిరిన ఒప్పందం
- హైదరాబాద్ డేటా సెంటర్ హబ్‌గా మారుతోందన్న రేవంత్ రెడ్డి



## సైఫ్‌అలీఖాన్ పై దాడి కేసు నిందితుడి అరెస్ట్...

- గురువారం రాత్రి సైఫ్ అలీ ఖాన్ పై దాడి
- తన నివాసంలోనే కత్తిపోట్లకు గురైన బాలీవుడ్ నటుడు
- నిందితుడి కోసం తీవ్ర గాలింపు
- ఛత్తీస్ గఢ్ లో అదుపులోకి తీసుకున్న రైల్వే పోలీసులు
- ఛత్తీస్ గఢ్ బయల్దేరిన ముంబయి పోలీసులు

జనవరి18,(నిజం చెపుతాం) బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ పై కత్తితో దాడి చేసిన నిందితుడు ఎట్టకేలకు పట్టుబడ్డాడు. గురువారం అర్ధరాత్రి సైఫ్ అలీ ఖాన్ తన నివాసంలోనే కత్తిపోట్లకు గురైన సంగతి తెలిసిందే. ఈ దాడి అనంతరం దుండగుడు పరారయ్యాడు. సీసీటీవీ ఫుటేజి ఆధారంగా అతడి కోసం పోలీసులు తీవ్రస్థాయిలో గాలింపు చేపట్టారు. దాదాపు 20 బృందాలుగా ఏర్పడిన పోలీసులు వివిధ ప్రాంతాలను జల్లెడపట్టారు. చివరికి నిందితుడిని ఛత్తీస్ గఢ్ లోని దుర్గ్ లో అరెస్ట్ చేశారు.




## కేజ్రీవాల్ కారుపై రాళ్ల దాడి...

**ఎన్నికల ప్రచారం సమయంలో రాళ్ల దాడి**

- బీజేపీ-ఆమ్ ఆద్మీ పార్టీల మాటల యుద్ధం
- ఓటమి భయంతో బీజేపీ తమ ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తోందన్న ఆమ్ ఆద్మీ
- కేజ్రీవాల్ కాన్వాయ్ ఇద్దరు వ్యక్తులను ఢీకొట్టిందన్న బీజేపీ

న్యూఢిల్లీ,జనవరి18,(నిజం చెపుతాం) ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కారుపై రాళ్ల దాడి జరిగింది. ఆయన ఈరోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆయన కారుపై రాళ్లను విసిరారు. రాళ్ల దాడిపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది.బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని ఆమ్ ఆద్మీ పార్టీ ఎక్స్ వేదికగా విమర్శించింది. ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ ఆ పార్టీ ఆందోళనకు గురవుతోందన్నారు. అందుకే కేజ్రీవాల్ ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించింది. కేజ్రీవాల్ ప్రచారం చేస్తుండగా బీజేపీకి చెందిన కొందరు కాన్వాయ్‌పై రాళ్లు రువ్వారని వెల్లడించింది. ఇలాంటి చర్యలకు ఆమ్ ఆద్మీ పార్టీ భయపడదని స్పష్టం చేసింది. ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు బుద్ధి చెబుతారని, ఇందుకు సంబంధించి రాళ్ల దాడి వీడియోను ఆమ్ ఆద్మీ పార్టీ పోస్ట్ చేసింది.





## తిరుమలకు పోటెత్తుతున్న భక్తులు...

**సప్తగిరి టోల్ ప్లాజా వద్ద ట్రాఫిక్ జామ్**

- ముగుస్తున్న వైకుంఠ ద్వార దర్శనాలు
- దీంతో అనూహ్యంగా పెరిగిన భక్తులు
- రోజుకు 70 వేల మందికి వైకుంఠ దర్శనం కల్పించేందకు ఏర్పాట్లు

తిరుమల, జనవరి18,(నిజం చెపుతాం) తిరుమలకు వెళుతున్న భక్తుల రద్దీ భారీగా పెరిగింది. ఈ క్రమంలో అలిపిరి వద్ద ఉన్న సప్తగిరి టోల్ ప్లాజా వద్ద భారీగా వాహనాలు బారులు తీరాయి. ఈ క్రమంలో అక్కడ ట్రాఫిక్ జామ్ అయింది.నేటితో శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం ముగియనుండటంతో అనూహ్యంగా భక్తుల రద్దీ పెరిగింది. రేపు అర్ధరాత్రి శ్రీవారి ఆలయంలోని వైకుంఠ ద్వారాలను టీటీడీ మూసివేయనుంది. దీంతో, వైకుంఠ ద్వార దర్శనం చేసుకునేందుకు భక్తులు కొండపైకి భారీగా చేరుకుంటున్నారు.

## పాలనపై దృష్టి సారించాలి

- వంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి మరీ అబద్ధాలు చెప్పారు: హరీశ్ రావు
- ఇచ్చిన హామీలు అమలు చేశామని ఢిల్లీలో అబద్ధాలు చెప్పారని విమర్శ
- కాంగ్రెస్ సర్కారు ఉద్యోగుల కష్టాలు పట్టించుకోవడం లేదని మండిపాటు



## ఎన్టీఆర్ ఒక పేరు కాదు.. ప్రభంజనం

- ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన చంద్రబాబు
- నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపారన్న బాబు
- ఎన్టీఆర్ తెలుగువాడి విశ్వరూపం అన్న లోకేశ్



## కోల్ ఇండియాలో ఉద్యోగ నియామకాలు...

- 434 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన కోల్ ఇండియా లిమిటెడ్
- దరఖాస్తులకు చివరి తేదీ ఫిబ్రవరి 14
- రూ.50 వేల నుంచి రూ.1.8 లక్షల వరకూ జీతం



## సికింద్రాబాద్ నుంచి కుంభమేళాకు ప్రత్యేక రైలు..

**- ప్యాకేజీ ప్రకటించిన ఐఆర్‌సీటీసీ**

- ఫిబ్రవరి 15న సికింద్రాబాద్‌లో బయలుదేరనున్న రైలు
- మొత్తం 8 రోజుల ప్రయాణంలో వారణాసి, అయోధ్య, ప్రయాగ్‌రాజ్ సందర్శన
- ఎకానమీ క్లాస్‌లో టికెట్ పెద్దలకు రూ. 23,035, పిల్లలకు రూ. 22,140



## కూర్చొని మాట్లాడుకుందాం...

- కొన్నిరోజులుగా తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్‌గా మంచు ఫ్యామిలీ గొడవలు
- సోషల్ మీడియా వేదికగా మంచు విష్ణు, మంచు మనోజ్ వరుస పోస్టులు



మిగతా 2వ పేజిలో..

# రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ

**మొదటిపేజీ తరువాయి..**

అర్హులని భావించినవారు.. ఎవరికైనా కార్డులు రాకపోతే గ్రామసభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.మరోవైపు, మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా కొత్త రేషన్ కార్డుల జారీ విషయంపై క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డు అందుతుందన్నారు. కుల సర్వే సమాచారం ఆధారంగానే కొత్త రేషన్ కార్డులు వస్తాయని, ఇందులో ఎలాంటి అపోహలు వద్దని రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం స్పష్టం చేశారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడారు. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 2 కోట్ల 90 లక్షల రేషన్ కార్డులున్నాయని మంత్రి తెలిపారు.గత పదేళ్లుగా రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లైన వారికి, కొత్త కుటుంబాలు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి జనవరి 26 నుంచి రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని, ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే నమ్మొద్దని, ఏవైనా సందేహాలు ఉంటే స్థానిక అధికారులను అడిగి తెలుసుకోవాలని ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఇక్క రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పడినప్పుడు ఇందుర్తి మండలం కూడా ఏర్పడుతుందని మంత్రి పొన్నం తెలిపారు. కాగా, జనవరి 26 నుంచి రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్త రేషన్ కార్డుల జారీకి కసరత్తులు వేగంగా జరుగుతున్నాయి.

# ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ మృతుల్లో తెలంగాణ మావో అగ్రనేత బడే చొక్కారావు

**మొదటిపేజీ తరువాయి..**

రెండ్రోజుల కిందట ఛత్తీస్ గఢ్–తెలంగాణ సరిహద్దులో జరిగిన ఎన్ కౌంటర్ లో 17 మంది నక్సల్స్ మృతి చెందడం తెలిసిందే. అయితే, మృతుల్లో మావో అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కూడా ఉన్నట్టు తాజాగా గుర్తించారు. ఇది మావోయిస్టులకు పెద్ద ఎదురుదెబ్బ అని చెప్పాలి. బడే చొక్కారావు మావోయిస్టు పార్టీలో తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా ఉన్నాడు. చొక్కారావు ఎన్నో ఏళ్లుగా భద్రతా బలగాలకు మోస్ట్ వాంటెడ్ గా ఉన్నాడు. గత 30 ఏళ్లుగా నక్సల్ ఉద్యమంలో కొనసాగుతున్నాడు. బడే చొక్కారావు స్వస్థలం ములుగు జిల్లాలోని కాల్వపల్లి గ్రామం. పెద్ద చదువులు చదవకపోయినా, టెక్నాలజీపై మంచి పట్టు ఉంది. గతంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా ఉన్న హరిభూషణ్ కరోనాతో మరణించడంతో, మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అతడి స్థానంలో బడే చొక్కారావుకు బాధ్యతలు అప్పగించింది. బడే చొక్కారావు భార్య రజిత కూడా నక్సల్స్ ఉద్యమంలో ఉండగా, 2023లో పోలీసులు అరెస్ట్ చేసినట్టు తెలుస్తోంది.

# తెలంగాణలో భారీ పెట్టుబడులకు ముందుకొచ్చిన సింగపూర్ సంస్థ

**మొదటిపేజీ తరువాయి..**

తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ఎస్టీటీ గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. రాష్ట్రంలో రూ.3,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఈ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఒప్పందం కుదిరింది.సింగపూర్‌లోని ఎస్టీటీ డేటా సెంటర్స్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎంవోయూపై ఎస్టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఎస్?టీటీ ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్‌ను నిర్వహిస్తోంది. ఇప్పుడు ముచ్చర్లలోని మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ డేటా సెంటర్ హబ్‌గా మారుతోందన్నారు. ఎస్టీటీ డేటా సెంటర్ నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు.

# పాలనపై దృష్టి సారించాలని హితవు

**మొదటిపేజీ తరువాయి..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సీఎం గారూ... మీ పాలనలో వేతనాలు అందక ఉద్యోగులు రోడ్డెక్కుతున్నారని మండిపడ్డారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇచ్చిన హామీలు అమలు చేశామని ఢిల్లీకి వెళ్లి మరీ అబద్ధాలు చెప్పారన్నారు.ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. నాలుగు నెలలుగా పంచాయతీ కార్మికులు, మూడు నెలలుగా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులు, నెల గడిచినా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు అందక కష్టాలు పడుతున్నారన్నారు.ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలు ఇలా వేలాదిమంది చిరు ఉద్యోగులు... తమకు వేతనాలు చెల్లించాలంటూ ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్న దయనీయ పరిస్థితి నెలకొందన్నారు.నెలలు గడిచినా వేతనాలు రాకపోవడంతో చిరు ఉద్యోగులకు కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుర్చీని కాపాడుకోవడం కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టడం, విదేశాలకు వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామని డబ్బా కొట్టుకోవడం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి సారించాలన్నారు.

# కోల్ ఇండియాలో ఉద్యోగ నియామకాలు...

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ భారీ జాబ్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 434 మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టుల భర్తీకి కోల్ ఇండియా చర్యలు చేపట్టింది. ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కమ్యూనిటీ డెవలప్ మెంట్ 20, పర్యావరణం 28, ఫైనాన్స్ 103, లీగల్ 18, మార్కెటింగ్ అండ్ సేల్స్ 25, మెటీరియల్ మేనేజ్‌మెంట్ 44, పర్సనల్ అండ్ హెచ్ ఆర్ 97, సెక్యూరిటీ 31, కోల్ ప్రిపరేషన్ 68 పోస్టులు ఉన్నాయి.

**అర్హతలు..**

ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి. అభ్యర్థుల వయసు 30 ఏళ్లు కలిగి ఉండాలి. రిజర్వుడ్ కేటాగిరి వర్గాల వారికి వయో సడలింపు నిబంధనలు వర్తించనున్నాయి.

**ఎంపిక విధానం...**

ఈ ఉద్యోగాలకు సీబీటీ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**వేతనాలు...**

ఈ 2 గ్రేడ్ వారికి రూ.50 వేల నుంచి రూ.1.5 లక్షల జీతం ఈ 3 గ్రేడ్ వారికి రూ.60 వేల నుంచి రూ.1.8 లక్షలు అప్లికేషన్ ఫీజు వివరాలకు వస్తే .. జనరల్, ఓబీసీ క్రిమీలేయర్ అండ్ నాన్ క్రిమీలేయర్, ఈడబ్ల్యుఎస్ కేటగిరి అభ్యర్థులకు రూ.1000, జీఎస్టీ రూ.180లు కలిపి మొత్తం రూ.1180లు చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థల ఉద్యోగులకు దరఖాస్తు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంది. ఆసక్తికల అభ్యర్థులు ఫిబ్రవరి 14 వరకు ఆన్ లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు పూర్తి వివరాల కొరకు ఈ లింక్ ను క్లిక్ చేయండి.

# సికింద్రాబాద్ నుంచి కుంభమేళాకు ప్రత్యేక రైలు..

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాకు వెళ్లే భక్తుల కోసం భారతీయ రైల్వే (ఐఆర్‌సీటీసీ) ప్రత్యేక రైలును ప్రకటించింది. ఫిబ్రవరి 15న ఈ రైలు సికింద్రాబాద్‌లో బయలుదేరి తిరిగి 22న నగరానికి చేరుకుంటుంది. మొత్తం 8 రోజులపాటు సాగే ఈ యాత్రలో వారణాసి, అయోధ్య, ప్రయాగ్‌రాజ్‌లను దర్శించుకునేందుకు వీలుగా ప్యాకేజీని రూపొందించింది. ఎకానమీ క్లాస్‌లో పెద్దలకు రూ. 23,035, 11 ఏళ్ల లోపు పిల్లలకు రూ. 22,140గా చార్జీలు నిర్ణయించారు. 15న సికింద్రాబాద్‌లో బయలుదేరే రైలు 18న ప్రయాగ్‌రాజ్ చేరుకుంటుంది. 19న వారణాసిలో కాశీవిశ్వనాథ్, కాశీ విశాలాక్షి, అన్నపూర్ణాదేవి ఆలయాలను భక్తులు దర్శించుకుని అదే రోజు అక్కడ విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం 20న అయోధ్య చేరుకుంటారు. అక్కడ శ్రీరామ జన్మభూమి, హనుమాన్ గర్హిని సందర్శించిన అనంతరం తిరుగు ప్రయాణం ప్రారంభమవుతుంది. 22న రాత్రి రైలు సికింద్రాబాద్ చేరుకుంటుంది. రైలు సికింద్రాబాద్, కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, పలాస, బ్రహ్మపూర్ (బరంపురం), చత్రపూర్, కుర్దారోడ్, భువనేశ్వర్, కటక్, భద్రక్, బాలాసూర్ స్టేషన్లలో ఆగుతుంది.

# సిపిఎం రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్**

ఆలేరు జనవరి 18 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా ప్రదర్శన బహిరంగ సభ పోస్టర్లను మండల పార్టీ ఆఫీసు లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ మాట్లాడుతూ నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం,రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీ రాష్ట్ర 4వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో 25,26,27 మరియు 28వ తేదీలలో నిర్వహిస్తున్నామని ఈ మహాసభలను ప్రజలందరూ ఆదరించి జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు.నాటినుండి నేటి వరకు సిపిఎం పార్టీ రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలిచిందని అన్నారు.గత పది సంవత్సరాల బిజెపి పాలనలో దేశంలో అనేక వైష్యమ్యాలు సృష్టించిందని అన్నారు.దేశ ప్రజల్లో స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలు,లౌకిక విధానం,ఫెడరల్ స్ఫూర్తిని నింపిన భారత రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని బలవంతంగా రుద్దాలనే ప్రయత్నం బిజెపి దాని అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయ రాములు,ఆలేరు సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,మండల




కార్యదర్శ వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య,జూకంటి పౌలు,నల్ల మాస తులసయ్య,పిక్క గణేష్,దాసి శంకర్,మండల కమిటి సభ్యులు సంగీ రాజు,మిట్ట శంకరయ్య,అందే అంజయ్య,చౌడబోయిన యాదగిరి,కేతావత్ లక్ష్మి, జాలపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 18(నిజం చెపుతాం)అన్ని అర్హతలు ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్,భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కార్యదర్శివర్గ సమావేశం మండల కార్యదర్శి వర్గసభ్యులు ఏదునూరి మల్లేశం అధ్యక్షతన జరుగగా ఈ సమావేశంలో కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ...గత పది సంవత్సరాల నుంచి బిఆర్ఎస్ పాలనలో అనేక సార్లు పేదలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు పెట్టి అధికారుల చుట్టూ, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి తిరిగి అలిసిపోయారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రజా సంక్షేమం పట్టకుండ, ప్రజలను ఇబ్బంది పెట్టిన బిఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ పార్టీకి అధికారమిస్తే గెలిచే వరకు అనేక సంక్షేమ పథకాలు ప్రకటించిన ఈ ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్నా ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. అమలు చేయడంలో గత ప్రభుత్వ విధానాలే అమలు చేస్తుందని విమర్శించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తానన్న ఈ ప్రభుత్వం ఒక్కొక్క గ్రామంలో 100 నుండి 200 మంది దాకా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు పెట్టుకుంటే కేవలం 20 నుండి 50 మందికి మాత్రమే రేషన్ కార్డులు సాంక్షన్ అయినట్టు చెప్తున్నారని అన్నారు. మరి మిగతా వారి పరిస్థితి ఏమి కావాలని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వము అర్హత కలిగి దరఖాస్తు చేసుకొన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని రేషన్ కార్డులు అందరికీ ఇచ్చేవరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని నర్సింహ హెచ్చరించారు.ఇంకా ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల




కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్,అన్నంపట్ల కృష్ణ,కొండమడుగు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ ముసుగులో రైతులను మోసం చేసేందుకు బీఆర్ఎస్ కొత్త నాటకం

**-రిలే దీక్షకు కూర్చోవడం సిగ్గుచేటు..మహేందర్ గౌడ్**

రాజపేట,జనవరి18(నిజం చెపుతాం) రాజపేట మండలంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, సాగునీరు పేరుతో బీఆర్ఎస్ కొత్త నాటకం మొదలు పెట్టిందని కాంగ్రెస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ పేర్కొన్నారు. రాజపేట మండల కేంద్రం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించరు.ఈ సందర్భంగామహేందర్ గౌడ్ మాట్లాడుతూ. ఆలేరు నియోజకవర్గానికి117చెరువులకు సాగునీరు అందించిన ఘనత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు దక్కుతుందన్నారు.ఎమ్మెల్యే కృషి ఫలితంగా నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చెరువులు, కుంటలు గొలుసు కొట్టు కాలువల ద్వారా నింపమన్నారు. రాజపేట మండలానికి కూడా సాగునీరు అందించే ఉద్దేశంతో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి.ఒక ప్రణాళిక బద్ధంగా వారు ముందుకెళ్తున్నార ని,కొన్ని సాంకేతిక కారణాల పరంగా ఇబ్బందులు ఉన్న మార్చి కల్లా మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే గతంలోనే చెప్పారని, గత ప్రభుత్వం పాలకుల నిర్లక్ష్యంతో ఇక్కడి ప్రాంతానికి నీళ్లు రాలేదని, ఇప్పుడు అదే పార్టీ ప్రతినిధులు జేఏసీ జేఏసీ ముసుగులో రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని. మండల ప్రజలు, రైతులు ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమాలతో పాటు మన రాజపేట మండలానికి సాగునీరు అందించేందుకు ముందుకు సాగుతామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని త్వరలో గొలుసు కొట్టు చెరులని నింపుతామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు



బుడిగే పెంటయ్య గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్మాలోతు విట్టల్ నాయక్,సిల్వేరు బాలరాజ్,నమిలే కేదారి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బల్లమహేష్,బొంత సుధాకర్,బల్ద శ్రీకాంత్,కళ్లెం పాండు,బొద్దుల నగేష్,రేగు సిద్ధులుతదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఒక పేరు కాదు.. ప్రభంజనం...

టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా చంద్రబాబు స్పందిస్తూ... నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసింది ఎన్టీఆరే అని చెప్పారు. బడుగు, బలహీనవర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది అని కొనియాడారు. స్త్రీలకు సాధికారతను ఇచ్చిన సంస్కర్త అని అన్నారు. స్వర్గీయ తారక రామరావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుడి స్మృతికి నివాళి అర్పిద్దామని చెప్పారు. మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ... ఎన్టీఆర్ ఒక పేరు కాదు, ఒక ప్రభంజనం అని అన్నారు. ఎన్టీఆర్ ఒక సంచలనం, తెలుగువాడి విశ్వరూపం అని చెప్పారు. వెండితెరపై రారాజుగా వెలుగొందారని, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారని అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లని నినదించారని చెప్పారు. కోట్లాది మంది హృదయాల్లో కొలువైన తన తాతగారే తనకు నిత్యస్ఫూర్తి అని అన్నారు.

# కూర్చొని మాట్లాడుకుందాం.....

**- నేను ఒంటరిగానే వస్తా: మంచు మనోజ్**

**- తాజాగా మనోజ్ 'ఎక్స్' వేదికగా మరో ఆసక్తికర పోస్ట్**

**- అయితే, ఈ పోస్టు ఎవరిని ఉద్దేశించి పెట్టారనేది మాత్రం డైరెక్ట్‌గా ఎక్కడా చెప్పని మనోజ్**

గత కొన్నిరోజులుగా మంచు ఫ్యామిలీ గొడవలు రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి. తండ్రీకొడుకుల మధ్య వైరం రచ్చకెక్కింది. ఒకరిపై ఒకరు దాడి చేసుకునే వరకు వెళ్లింది. ఇప్పుడు మాటల యుద్ధం మొదలైంది. సోషల్ మీడియా వేదికగా మంచు విష్ణు, మంచు మనోజ్ వరుస పోస్టులతో హీట్ ఎక్కిస్తున్నారు. తాజాగా మనోజ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా మరో ఆసక్తికర పోస్ట్ చేశారు. కూర్చొని మాట్లాడుకుందామని, తాను సింగిల్‌గానే వస్తానని అందులో పేర్కొన్నారు. అయితే, ఆయన ఈ పోస్టు ఎవరిని ఉద్దేశించి పెట్టారనేది మాత్రం మనోజ్ డైరెక్ట్‌గా ఎక్కడా చెప్పలేదు. "కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నాన్న, ఇంట్లోని మహిళలు, ఉద్యోగులు, మిగిలిన వాళ్లను పక్కనపెట్టి మనమే సామరస్యపూర్వకంగా చర్చించుకుందాం. ఏమంటావ్. నేను ఒంటిరిగానే వస్తానని మాటిస్తున్నా. నీకు నచ్చిన వాళ్లను నీవు తీసుకురావచ్చు. లేదంటే మనమే ఆరోగ్యకరమైన చర్చ పెట్టుకుందాం. నీ కరెంట్‌తీగ" అని మనోజ్ ట్వీట్‌లో రాసుకొచ్చారు. ఇప్పుడీ ట్వీట్ సోషల్ మీడియా వైరల్ అవుతోంది.

# రాజపేట సాగునీటి కోసం రైతు జేఏసీ రిలే నిరాహార దీక్ష



రాజపేట,జనవరి18(నిజంచెపుతాం) రాజపేట మండలం లో ఉన్న అన్ని గొలుసు కట్టు చెరువులను మల్లన్న సాగర్ జలాలతో నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిలపక్ష రైతు జేఏసీ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ మాట్లాడుతూ. జగదేపూర్ వద్ద ఉన్న మల్లన్న సాగర్ కాలువ 15వ ఓటి ద్వారా రాజపేట మండలానికి సాగునీరు అందిస్తామని ఆలేరు ఎమ్మెల్యే బీర్లఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఆలేరు నియోజకవర్గంలో రాజపేట మండలం ఉందా లేదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సాగునీరు అందించి. ఒక్క రాజపేట మండలానికి నీరు ఇవ్వకపోవడంతో ఇక్కడి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని రాజాపేట మండలానికి నీరు వచ్చేవరకు తమ దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో మండల పార్టీ సంఘీభావం తెలిపింది,మరియు వివిధ గ్రామాల రైతులు దీక్షలో పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజును ఘనంగా సన్మానించిన పాత్రికేయులు



చౌటుప్పల్,జనవరి 18(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జన్మదిన సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చౌటుప్పల్ పత్రికా రిపోర్టర్లు చైర్మన్ వెన్ రెడ్డి రాజు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సందీప్,మల్లేశం,కృష్ణ, తోనేశ్వర్,స్వామినాథం, కూచిమల్ల భగవంత్,యువరాజు తదితర పత్రికా రిపోర్టర్లు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన యెల్లంల సంజీవరెడ్డి



మోటకొండూరు: జనవరి 18(నిజం చెపుతాం) మోటకొండూరు మండల పరిధిలోని చామపూర్ గ్రామంలో ఇటీవల వృద్ధాప్యంతో మరణించిన మహ్మద్ సహేద్ అలీ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులు





మిర్యాలగూడ జనవరి 18(నిజం చెపుతా%శీ% న్యూస్)మిర్యాలగూడ పట్టణంలో సాగర్ రోడ్డులో గల నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి 29వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సోదరుడు నల్లమోతు సాంబశివరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన నందమూరి తారక రామారావు గారి సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎన్.టి.ఆర్ మున్సిపల్ కాంప్లెక్స్‌లో మిర్యాలగూడ కమ్మ సంఘం %-% పచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి రమేష్, కునాల గోపాలకృష్ణ, పోట్ల వెంకటేశ్వరరావు, ఫణి కుమార్, తిరుమలపాలు సురేష్, కటకురి శ్రీను, పరిమి రామవతరం, అన్నపర్తి గంగాధర్, చిన్నం రమేష్ బాబు, మాశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటం చేస్తాం..

## - సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు జూకంటి పౌల్



ఆలేరు జనవరి 18 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని గుండ్లగూడెం లో శనివారం నాడు గ్రామశాఖ అధ్యక్షురాలు గ్యార అండాలు అధ్యక్షతన గ్రామశాఖ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు జూకంటి పౌల్ మాట్లాడుతూ గ్రామంలోని పార్టీ సభ్యత్వాని పెంచాలని,జనవరి మాసంలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని,కొత్తగా ప్రజాసంఘాలు నిర్మించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలన్నీ అర్హులైన వారికి అందరికీ ఇవ్వాలని,ప్రతి ఇంటికి సందర్శించి గ్రామంలోని నిరుపేదలకు ఇల్లు,రేషన్ కార్డు సౌకర్యాలు కల్పించాలన్నారు. నిరుపేదలకు ఇంటి నిర్మాణం చేపట్టి గ్రామంలోని నిరుపేద వారికి ఇండ్లు నిర్మించాలని,రేషన్ కార్డులు ఇవ్వాలని వృద్ధాప్య పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలనీ డైమండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి మిట్ట శంకరయ్య,మేకల బాలరాజు శాఖ సహాయ కార్యదర్శి చెక్కిళ్ల ఉపేంద్ర,రమణమ్మ,కోల సదానందం,బింగి చంద్రయ్య,గుగులోతు రమేష్,ఎండి సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ ని ఆహ్వానించిన బాబా సాహెబ్ గూడెం గుడి కార్యవర్గం



నకిరేకల్18( నిజం చెప్తాం )ఈరోజు బాబాసాయిగూడెం లో శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి గుడి విగ్రహ ప్రతిష్ట ఫిబ్రవరి 1 2 3 తేదీలవంటి జరిగే విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి దైద రవీందర్ గారి స్వగృహంలో వెళ్లి వారిని మర్యాదపురం కలిసి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆహ్వానించిన ముత్యాలమ్మ గుడి సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ చింతల శ్రీనివాస్ యాదవ్ భూపతి వెంకటనరసయ్య సింగం వెంకన్న వరికుప్పల యాదగిరి భూపతి సైదులు తాడూరి ముత్తయ్య వరికుప్పల రాములు నారా నరసింహ జాలాజు యాదయ్య జాలాజు శ్రీనివాస్ భూపతి నరసింహ చౌగోని వీరస్వామి భూపతి వీరయ్య తదితరులు పాల్గొన్నారు%అ

# ఘనంగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జన్మదిన వేడుకలు



చౌటుప్పల్,జనవరి 18(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జన్మదిన వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. పురపాలక సంఘం ఆవరణలో జరిగిన వేడుకలలో పెద్ద ఎత్తున వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాలకవర్గ సభ్యులు, అధికారులు, అనధికారులు,వివిధ పార్టీల నాయకులు, మిత్రులు,స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొని వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు, ఉద్యోగులకు మున్సిపల్ చైర్మన్ దంపతులు దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మున్సిపల్ చైర్మన్ రాబోయే కాలంలో ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకున్నారు. అదేవిధంగా ఆయన అభిమానులు,పార్టీ శ్రేణులు వివిధ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజా గౌడ్ జన్మదిన వేడుకలు



చౌటుప్పల్,జనవరి 18(నిజం చెపుతాం): మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి సాయ సహకారాలతో నిరంతరం చౌటుప్పల్ పట్టణ అభివృద్ధి ప్రగతి కోసం శ్రమిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి పేరుపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెరుకు లింగస్వామి గౌడ్, సుర్వి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని అమ్మానాన్న ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం, శివాలయంలో పబ్బు రాజు గౌడ్ పేరు మీద పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపాలిటీ అధ్యక్షుడు మోగుదాల రమేష్ గౌడ్,కౌన్సిలర్లు ఎండి బాబా షరీఫ్, బాలకృష్ణ గౌడ్, శ్రీ సీతారామ దేవస్థానం అధ్యక్షుడు బొబ్బిలి మురళి,కామిశెట్టి చంద్రశేఖర్,గుర్రం పాండు,పస్తం గంగా రాములు, వ్యాపారవేత వడ్డే గోని నరసింహ గౌడ్, వీరమల్ల సత్తయ్య గౌడ్,చాంద్ పాషా, ఊడుగు రమేష్ గౌడ్, వర్కాల రవి,యువజన నాయకులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వివిధ హోదాలో ఉన్న వంటి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పబ్బు రాజా గౌడ్ జన్మదిన వేడుకలు



## - బత్తుల విప్లవ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



చౌటుప్పల్,జనవరి 18(నిజం చెపుతాం): మునుగోడు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ జన్మదినం సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శివాలయంలో చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,శ్రీ మల్లికార్జున స్వామి భ్రమరాంబిక దేవిలకు ప్రత్యేక పూజలు నిర్వహించి,శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మోగుదాల రమేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తొర్పునూరి రవి గౌడ్,మలిగే మల్లేష్ గౌడ్,బొబ్బిళ్ళ రాజేందర్,పబ్బు శ్రీకాంత్,లింగస్వామి, నాగరాజు గౌడ్,మహేష్,బాలగోని శ్రీకాంత్,సాయి,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన వారి అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

## - బిజెపి నాయకులు జరుపుల వినోద్



సంస్థాన్ నారాయణపురం,జనవరి18,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం అర్హత కలిగిన పేద వారందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయాలి బిజెపి నాయకులు జరుపుల వినోద్.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు జారీ చేయకపోనందున పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు నేడు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులను జారీ చేయాలని అదేవిధంగా కొత్త కుటుంబ సభ్యులను జతపరచాలి అని ఆయన ప్రభుత్వానికివిన్నవించారు. ఈకార్యక్రమంలోపార్టీకార్యకర్తలు,తదితరులు,పాల గ్గొన్నారు.

# రోగులను భయపెడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి భవనాలు కొత్త కృష్ణ




ఆలేరు జనవరి 18 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో ఔట్ పేషంట్ (ఓ.పీ) విభాగం పై కప్పు శితిలావస్థకు వచ్చిన పట్టించుకునే వారు కరువైన్న కొత్త కృష్ణ.ప్రభుత్వ వైద్యం అంటేనే భయం వేసే ప్రస్తుత రోజుల్లో ఆసుపత్రి భవనాలు కూడా వైద్యనికి వచ్చే రోగులను భయపెట్టే పరిస్థితి దాపరించిందన్నారు. ఇట్టి విషయం పై సంబంధిత అధికారులు,పాలకులు స్పందించి భవన మరమ్మత్తులు చేయించాలని రోగులు కోరుతున్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 18 (నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి నరసింహ,కోట ఎల్లయ్య,షేక్ మున్నాబీ ఇటీవల అనారోగ్యంతో మృతి మరణించారు. ఇట్టి తెలిసిన సామాజికవేత్త బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తనవంతు సాయంగా ప్రతి ఒక్క కుటుంబానికి ఐదు రూపాయల చొప్పున మొత్తం 15 వేల రూపాయలను ఆర్థిక సాయంగా ఆయన చేతుల మీదుగా మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓరుగంటి రమేష్ గౌడ్,గంజి సందీప్,పండుగ కిరణ్,బొమ్మలపు బాలరాజు,షేక్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమం



చౌటుప్పల్,జనవరి 18(నిజం చెపుతాం): స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని చౌటుప్పల్ తెలుగుదేశం మండల పార్టీ కార్యాలయంలో ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జుడుగు లక్ష్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి పేదలకు ఎనలేని సేవలు అందించారని,దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి,పేదవారికి కడుపునిండా అన్నం పెట్టాడన్నారు. అంతేకాకుండా మండల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకు పాలనను తీసుకొచ్చాడని,అనేక సంక్షేమ పథకాలు ఎన్టీఆర్ హయంలో రూపు దిద్దుకున్నాయని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు ఢిల్లీ కళమ్మ,మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మారగోని అశోక్ గౌడ్,పాశం రఘుపతి,తడక కోటేశ్వర్,ముత్యాల పాపిరెడ్డి,చిలువేరు రాజు, నూనె వెంకటేశం,దూడల జంగయ్య,ఆకుల శంకరయ్య,చికూరి నరసింహ,అంతటి కిష్టయ్య,బోదుల గణేష్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఎకరానికి సాగు నీటి అందిస్తాం



### - నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ జనవరి 18 ( నిజం చెప్తాం )ప్రతి ఎకరానికి సాగు నీటి అందించడమే లక్ష్యం అన్న నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం అన్నారు, శనివారం నాడు కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అధికారులు, స్థానిక రైతులతో కలిసి పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారుఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, రైతులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో అయిటి పాముల లిఫ్ట్ మంజూరు అయ్యిందిఈ ప్రాజెక్టు ను 8 నెలల్లో పూర్తి చేసుకుందాంఈ ప్రాజెక్టు ద్వారా 8 వేల ఏకారాలను నీరు అందిస్తాందశాబ్దాల కళ ఈ ప్రాజెక్టు గతంలో నిమ్మతోటలను బ్రతికిచ్చ కోవటానికి ట్రాక్టర్ లతో నీల్లు తెచ్చి సాదుకున్నాం... ఇకపై ఆ కష్టం రావొద్దురైతులు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నఇక్కడ కేవలం 2 ఎకారల ల్యాండ్ ఇష్యూ మాత్రమే మిగిలింది, అది రెండు మూడు రోజుల్లో పూర్తి చేసి పనులు ప్రారంభిస్తాం త్వరలో గౌరవ నీటి పారుదల మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదగా పనులను ప్రారంభిస్తాం

## సాగుకు యోగ్యమైన భూములను గుర్తించాలి..

### -మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్



రాజాపేట, జనవరి 18(నిజంచెపుతాం) రైతు భరోసా పథకం కోసం సాగు యోగ్యమయ్యే భూములను గుర్తించాలని మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ అన్నారు.శనివారం రాజపేట మండలం రేణికుంట గ్రామంలో నిర్వహిస్తున్న సర్వే తీరునుఆయన పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యం కానీభూములను గుర్తించడం జరుగుతుందని దీనికోసం సోమవారం వరకు సర్వే నిర్వహిస్తుందని తెలిపారు.ఈ సర్వే పూర్తయిన తర్వాత 21 నుంచి24 వరకు గ్రామసభలు పెట్టి అర్హులను గుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్,ఎంపీఓ కిషన్,ఆర్ ఐ,ఏఈఓ,సర్వేర్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులు అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు




చౌటుప్పల్ జనవరి 18(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు జరిపిన తనిఖీల్లో అక్రమంగా పశువులు రవాణా చేస్తున్న టీఎస్29 టిఏ3458 నెంబర్ గల వాహనంలో 6 పశువులు కోదాడ నుండి హైదరాబాద్ లోని పలక్ నామ తబేలకు వాహన యజమాని అనిల్ ఆజ్ఞ మేరకు డ్రైవర్ ఎస్.కె ఆసిఫ్ మరియు క్లీనర్ ఎస్.కె కాదిర్ లు అక్రమంగా పశువులు రవాణా చేస్తుండగా పట్టుకొని,వాటిని జియా కూడా గోశాలకు తరలించి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ తెలిపారు.

## స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు- వి. రవళి




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 18 (నిజం చెపుతాం)స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. షాద్ నగర్ పట్టణానికి చెందిన, వి.రవళి నరసింహ చారి కుటుంబానికి 3బహుమతి క్యాష్ అవార్డు రెండు వేల రూపాయలు ముగ్గుల పోటీలో బహుమతిని వెంకయ్య నాయుడు మాజీ ఉపరాష్ట్రపతి అందించడం జరిగింది. స్వర్ణభారతి ట్రస్ట్ కు వి. రవళి .కుటుంబానికి గాంధీనగర్ కాలనీ నివాసులు షాద్ నగర్ ప్రజలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది మరియు డిస్టిక్ కన్జ్యూమర్ కమిషనర్మీడియేటర్ శ్రీ డి గోపాల్ నాయుడు అభినందనలు తెలియజేశారు.

# నిజం చెపుతాం క్యాలండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



నిజం చెపుతాం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో బంకల రవి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 12 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సమక్షంలో నిజం తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.నిజం చెపుతాం తెలుగు దినపత్రిక ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో బంకల రవీందర్ ఆధ్వర్యంలో, వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నిజం క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్. కలెక్టర్ మాట్లాడుతూ నిజం క్యాలెండర్ చాలా బాగుంది అని ప్రశంసించారు,ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన నిజం చెబుతాం రిపోర్టర్లు పాల్గొనడం జరిగింది. మరియు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డి పి ఆర్ ఓ సీతారాం, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేశవులు,శ్రీనివాసులు, శేఖర్,శ్రీను, రాములు,యాదగిరి,మతిన్, కిషన్, బాలపిరు పాల్గొన్నారు

# గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం

### - వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 18 (నిజం చెపుతాం)తాటిపాముల గ్రామంలో70 లక్షల వ్యయంతో గ్రామంలో ప్రధాన సిసి రోడ్డు నిర్మాణం.చెరువు కట్ట బలోపేతం పంట కాలువల మరమ్మత్తులకు ప్రత్యేక చర్యలు,శ్రీ రంగాపురం మండలం తాటిపాముల గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తారని ప్రభుత్వం పరంగా అందజేసే పథకాలను ప్రతి ఇంటికి చేరేలా చూస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.18 లక్షల వ్యయంతో గ్రామంలోని పాఠశాలలో నిర్మించే అదనపు గదుల నిర్మాణాలకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభివృద్ధి కోసం అనేక పథకాలు చేపట్టిందని ఆర్టీసీ బస్సులు మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం, సబ్సిడీ సిలిండర్లు, అనేక పథకాలను అమలు చేసిందన్నారు.జనవరి 26 గణతంత్ర దినోత్సవ నాటి నుంచి మరో నాలుగు పథకాలను అమలు చేస్తున్నామని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలకు అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని ఎమ్మెల్యే వివరించారు.త్వరలోనే కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకంలో అమలుపరిచే తులం బంగారం, మహిళలకు 2500భృతి , 4000 పెన్షన్ అమలు చేస్తామని ఆయన చెప్పారు.రైతులకు మద్దతు ధర ఇస్తూనే సాగు చేసిన ప్రతి రైతుకు క్వింటాల్ గో 500 బోనస్ను ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్దజీత గాడిలా పని చేస్తానని మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీనే అని, నేను కూడా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గానే ఉన్నానని, మన పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గారు కాంగ్రెస్ పార్టీనే అని, రానున్న ఎన్నికల్లో సైతం ప్రతి గ్రామం నుంచి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీలను కాంగ్రెస్ పార్టీ వల్లనే గెలిపిస్తే అభివృద్ధి త్వరితగతిన అవుతుందని ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వ్యక్తులను గెలిపించాలని ఆయన సూచించారు.తాటిపాముల గ్రామ శివారులోనే ఒక పెద్ద ఇండస్ట్రియల్ రాబోతుంది, దాంతోపాటు, నియోజకవర్గానికి స్పోర్ట్స్ స్కూల్ రాబోతుందని ఎమ్మెల్యే చెప్పారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి పిఎసిఎస్ దీర్ఘకాలికరణాలు తీసుకున్న రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వన్ టైం సెటిల్మెంట్ ఓ టి ఎస్ వెసులుబాటును కల్పించిందని అన్నదాతలందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా గ్రామంలో 5లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణం పనులు ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో పెబ్బేరు మండల మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, వైస్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పార్వతమ్మవెంకటయ్యనాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వాసుదేవారెడ్డి, తాసిల్దార్, ఎంపీడీవో, పంచాయతీరాజ్ డి ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేఘన్న అభయహస్తం అందజేత



రేవల్లి మండల రిపోర్టర్ 18 (నిజం చెపుతాం) రేవల్లి మండలం, గ్రామం భర్త కొండలయ్య 60 సంవత్సరాలు, ఆరోగ్యం బాగలేక చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని వాడల పర్వతాలు రెవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శిలా రెడ్డికి విషయం చెప్పగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభయహస్తం ద్వారా చనిపోయిన చిన్నమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేష్ యాదవ్, కూర చందు, తప్ప రాజయ్య, ఊళ్లేందుల వెంకటయ్య, ఊళ్లేందుల సైదులు, మ్యాదరామోని కృష్ణయ్య, కట్టేకల వెంకటస్వామి, చాకలి వెంకటస్వామి, మ్యాదరామోని బాలయ్య, అంకూరి మహేష్, తప్ప పర్వతాలు, తప్ప రామకృష్ణ, తప్ప వెంకటస్వామి, తప్ప మల్లయ్య, తప్ప శ్రీను, కట్టేకాల బాలరాజ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికే పరిమితమైన ఏదుట్ల గ్రామ సబ్ స్టేషన్



గోపాల్పేట మండల రిపోర్టర్ తేదీ 18 శనివారం (నిజం చెబుతాం)గతంలో ఏదుట్ల గ్రామ రైతులకు వ్యవసాయ రంగ సమస్య విద్యుత్తు లో వోల్టేజ్ తో బాధపడుతూ ఆనాటి మంత్రివర్యులు గౌరవ శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగా సబ్ స్టేషన్ మంజూరు చేయించి త్వరితగతిన పనులు కూడా పూర్తి చేయించడం జరిగింది. తర్వాత ప్రభుత్వం మారినందువల్ల ప్రారంభం చేయలేకపోయినారు. కొత్తగా ఏర్పడినటువంటి ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారి చేతుల మీదుగా ఇదే నెల 9వ తారీకు నాడు వచ్చి అట్టహాసంగా ప్రారంభం చేయడం జరిగింది కానీ ఈరోజుకు పది రోజులు గడిచిన సబ్ స్టేషన్ లో కరెంటు ఇన్కమింగ్ మాత్రమే ఉంది వ్యవసాయని గాని గ్రామానికి సంబంధించింది కానీ సరఫరా చేయడానికి స్తంభాలు మాత్రమే పాతినారు కానీ వైర్లు మాత్రం లాగలేదు సరఫరా లేదు నేటికి రైతుల కష్టాలు తీరలేదు కావున రైతులను రైతు బాధలను దృష్టిలో ఉంచుకొని కరెంటును సరఫరా చేసి రైతులను ఆదుకోవాల్సిందిగా కోరుతున్నాము. కార్యక్రమంలో ఏదుట్ల గ్రామ మరియు పరిసరాల గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గుజిలి తండా పాఠశాలను పునః ప్రారంభం..

### - డాక్టర్, రామచంద్రనాయక్, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 18,( నిజం న్యూస్) గత పది సంవత్సరాల క్రితం మూతపడ్డ గుజిలి తండ పాటశాలను పునఃప్రారంభించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్ర నాయక్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి సిరోల్ మండల విద్యాశాఖ అధికారి ఇస్లావత్ లచ్చిరామ్ నాయక్, కొరవి మండల విద్యాశాఖ అధికారి. వాంకడోత్ బాలాజీ నాయక్, చింతపల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు. బానోత్ శంకర్ నాయక్, ఏ సి జి మందుల శ్రీరాములు. సంతోష్ పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




గూడూరు ప్రతినిధి జనవరి 18 నిజం చెబుతాం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శాఖ ఆధ్వర్యంలో రేపు ఆదివారం జనవరి 19వ తేదీన ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగే డీఎస్సీ 2024 ఉపాధ్యాయుల అవగాహన సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని టి పి టి ఎఫ్ గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో జడ్ పి ఎచ్ ఏస్ పొనుగోడు లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా టీపిటిఎఫ్ మండల అధ్యక్షులు ఈక ఆదినారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయులు విద్యారంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయని వృత్తిలోకి అడుగుపెట్టిన నూతన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర విద్యా సమస్యలు వారి బాధ్యతల గురించి అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని ఈ కారణంగానే ఈ సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ సదస్సులో ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర-సమకాలిన కర్తవ్యాలు అనే అంశంపై ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు %ూ% నరసింహారెడ్డి ప్రసంగించనున్నారని లివృత్తిని భద్రత పాఠశాలల పరిరక్షణ లి అనే అంశంపై టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైన శ్రీనివాసులు ఉపన్యాసం ఇవ్వనున్నారని కావున ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గండి ఉదయ్ కిరణ్, ఊకె శ్రీనివాస్ మేడ జగ్గయ్య పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ప్రజా సమస్యలపై దయాకర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన రావూరి రామ చంద్రయ్య



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 18, (నిజం న్యూస్)శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో ఆయన మేనల్లుడు, క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్, తంబూరి దయాకర్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి, బయ్యారం మండల%శీ% లో నీ పలు ప్రజా సమస్యలపై వినతి పత్రం సమర్పించిన ఇల్లందు నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, హ్యూమన్ రైట్స్, హ్యూమన్ సేఫ్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రావూరి రామచంద్రయ్య. ఈ సందర్భంగా వారిరువురి మధ్య పలు ప్రజా సమస్యలు చర్చకు వచ్చాయని, వాటి పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని తంబూరి దయాకర్ రెడ్డి అన్నారని రామచంద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారికి రామచంద్రయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

## సైబర్ నేరగాండ్ల పట్ల బ్యాంకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**:-సీఐ రవికుమార్**



బయ్యారం:జనవరి. 18.(నిజం చెపుతాం )సైబర్ నేరగాళ్లు బ్యాంకు లావాదేవీలను చోరీ చేసే ప్రమాదం ఉందని, వారిపట్ల బ్యాంకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సిఐ రవికుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో బ్యాంకు మేనేజర్లతో సీఐ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకులోని వినియోగదారుల ఖాతాలు సైబర్ నేరగాళ్ల చోరీ చేసే ప్రమాదం ఉందని, బ్యాంకు వినియోగదారులు వ్యక్తిగత అకౌంట్ల నెంబర్ లు ఇతరుల బయట ఎవరికి చెప్పవద్దని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండేవిధంగా బ్యాంకు సిబ్బంది వినియోగదారులకు అవగాహన సదస్సులు నిర్వహించి ,ఆవేర్ నెస్ తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి మండలం లోని అన్ని బ్యాంకుల మేనేజర్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన పలువురు నేతలు



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా):మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి జిల్లాలో పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు, ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. అనపర్తి మండలం పొలమూరు లో ఎన్టీఆర్ విగ్రహానికి అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెదపూడి మండలం, పెదపూడిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూటమి నాయకులు అరుమిల్లి అమ్మన్న చౌదరి, పుట్టా గంగాధర చౌదరి ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ అభిమానులతో కలసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరుమిల్లి వాసు, వెదుళ్ల సతీష్, తెలుగుదేశం దత్తుడు, మందపల్లి సత్యనారాయణ, బీజేపీ నేత తోటకూర విశ్వేశ్వరరావు,అనపర్తి ఉమ్మడి కూటమి నేతలు, పోలమూరు గ్రామ ఉమ్మడి కూటమి నేతలు, పెదపూడి మండల ఉమ్మడి కూటమి నేతలు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా నగర సంకీర్తన ముగింపు



అనపర్తి, జనవరి17, నిజం చెపుతాం న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పొలమూరు గ్రామం ఎన్టీఆర్ కాలనీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నుండి ధనుర్మాసం పురస్కరించుకుని వైభవంగా నగర సంకీర్తన చివరి రోజుగా పొలమూరు గ్రామపురవీధుల్లో తెల్లవారుజామున శ్రీకృష్ణుని విగ్రహం పట్టుకుని నగర సంకీర్తన హరే రామ హరే కృష్ణ అంటూ దైవ నామస్మరణ తో భజనలు చేస్తూ భక్తితో దైవ సంకీర్తనలు చేస్తూ నగర సంకీర్తన ముగింపు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, పిల్లలు, శ్రీ విశ్వశాంతి సనాతన సత్సంగం సభ్యులు, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలి...

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య డిమాండ్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 18, (నిజం న్యూస్). ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు పెట్టుకున్న అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని శనివారం మున్సిపల్ ఆఫీసు ముందు ధర్నా చేసిన సిపిఎం పార్టీ పట్టణ కమిటీ.మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎన్ రవీందర్ కి వినతి పత్రం ఇచ్చిన సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు పెట్టుకున్న అర్హుల అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇచ్చే దానిలో నిర్లక్ష్యం చేసింది. కాబట్టే గద్దె దింపారని అన్నారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక సంక్షేమ పథకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజాపాలనను పటిష్టాత్మకంగా తీసుకొని అందులో దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఆ దరఖాస్తులులో ఆప్షన్ లేకున్నా ఒక తెల్ల పేపరు మీద రాసుకుని దరఖాస్తు పెట్టుకున్న రేషన్ కార్డులు ఇస్తామని అధికారులు ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఒక్కొక్క కుటుంబంలో ఇద్దరు ముగ్గురు పిల్లలు పెళ్లిళ్లు చేసుకుని వేరు కాపురము పెట్టుకొని జీవిస్తున్నారు. వీరికి రేషన్ కార్డులు లేక సంక్షేమ పథకాలు అందని ద్రాక్ష లాగా మారిందన్నారు. మహబూబాబాద్ పట్టణంలో ప్రతి వార్డులో 200 వరకు దరఖాస్తులు పెట్టుకున్నారు. కానీ ప్రతి వార్డుకు20 నుండి 30 వరకు ఎంపిక చేసినట్లు చెప్పుతున్నారు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే రేషన్ కార్డు కీలకం కాబట్టి వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రేషన్ కార్డులు అర్హులైన అందరికీ అందాలంటే దరఖాస్తు గడువును పొడిగించాలని కోరారు. లేని వెడల పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్. వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు. పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న. నక్క సైదులు. బానోతు వెంకన్న. తోట శ్రీనివాస్ .ఎర్ర శ్రీనివాస్. మందుల మహేందర్. బానోత్ ప్రకాష్. తోట యాకయ్య. తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్...





కాకినాడ, జనవరి 18 (నిజం ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రారంభించిన స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాల్లో సక్రమంగా నిర్వహించి స్వేచ్ఛతపై అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు.స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని శనివారం కాకినాడ వారి కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో జె.వెంకట్రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయం పరిసరాలను శుభ్రపరిచారు. కలెక్టర్ కార్యాలయం చుట్టూ ఉన్న పౌరసరఫరాలు, వికాస, వివేకానంద హాలు, డ్వామా కార్యాలయ ఆవరణంలో ఉన్న ప్లాస్టిక్ బాటిల్స్, ఇతర చెత్తను సేకరించి ప్రదేశాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా. వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది అందరితో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నెలకు ఒక అంశాన్ని ఎంచుకుని ఈ స్వచ్ఛ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. న్యూ ఇయర్-క్లీన్ స్టార్ట్ అనే ప్రత్యేక అంశంతో ఈ జనవరి నెల స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కాకినాడ కలెక్టరేట్ ఆవరణంలోని పరిసరాలను కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులతో కలిసి శుభ్రం చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ స్వచ్ఛ కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వామ్యులు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనిని ద్వారా స్వచ్ఛతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీపీవో పీ త్రినాథ్, సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డీ.నాగార్జున, పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం దేవులా నాయక్, వికాస పీడీ కె.లచ్చారావు, జౌళి శాఖ ఏడీ పెద్దిరాజు, కలెక్టరేట్ ఏవో రామ్మోహన్ రావు, వివిధ సెక్షన్ల సూపర్డెంట్లు, ఓ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి ఎం.ఉదయ భాస్కర్ రాజు ఇతర సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి....

**- భద్రత మాసోత్సవాలు సందర్భంగా డిటిసి పిలుపు...**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 18 :-..హెల్మెట్ ధరించి తమ అమూల్యమైన ప్రాణాలు కాపాడుకోవాలని కాకినాడ జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ ఉప శాఖాధికారి కె శ్రీధర్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక ఆర్టీవో ఆఫీసులో వివిధ ఆటో సంఘాల, ఇతర వాహనాల సంఘాల నాయకులతో రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారులు సమావేశం అయ్యారు ఈ సందర్భంగా డిటిసి మాట్లాడుతూ 2024 లో రోడ్ ప్రమాదృశ్య 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని వారిలో చాలా మంది ధరించకపోవడం ముఖ్య కారణం అని తెలిపారు అలాగే వాహనదారులు రావణా గార్లు తమ ప్రయాణం సుగమముగా జరిగే విధముగా అన్ని ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు నాలుగు చక్రాల వాహన డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్టు ధరించాలని అలాగే ద్విచక్ర వాహదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని కోరారు ప్రభుత్వం ఎన్ని రకాలు చర్యలు తీసుకుంటున్న సరే వీరు సరైన డ్రైవింగ్ రక్షణ చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన వెలిబుచ్చారు అలాగే ఆటోలో ముగ్గురు కన్నా ఎక్కువ మందిని తీసుకెళ్లకూడదని స్కూల్ ఆటోలు ఆరుగురు విద్యార్థులు మించి ఎక్కించుకోకూడదని తెలిపారు ప్రయాణ రక్షణ చర్యలు తీసుకొని వాహదారులపై ప్రభుత్వ ఆదేశాలను దృష్టిలో పెట్టుకుని తగిన కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అలాగే హిట్ అండ్ డ్రైవ్ కేసుల్లో మరణించిన వారికి ప్రభుత్వం నియమ నిబంధనలు ప్రకారము ఎప్పటికీ చాలామందికి ఆర్థిక సహాయం ఆర్థిక సహాయం అందించామని గుర్తుచేశారు . వాహదారులు డ్రైవర్లు ఇతరులు తప్పనిసరిగా రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మురళీకృష్ణ డాక్టర్ పద్మావతి రమణ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ టి ఆర్ పైఅభిమానాన్ని చాటుకున్న'ఆటోడ్రైవర్ 'కాకినాద...

**- సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేసిన ఎన్ టి ఆర్ ధన్యుడు..**





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 18 :-..కూటమి ప్రభుత్వం ఎన్ టి ఆర్ హౌసింగ్ కాంప్లెక్స్ లు నిర్మించాలి.. మద్యపాన నియంత్రణకు బడ్జెట్ కేటాయించాలి.. దూసర్లపూడి రమణరాజు.నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా వివేకా అభ్యుదయ సేవాసమితి అధ్యక్షులు ఆటో డ్రైవర్ పెంకె నూకరాజు తన స్వంత ఆదాయంతో దుమ్ముల పేటలోని 10మంది అనాధ వయోవృద్ధుల ఇండ్లకు వెళ్లి దుప్పట్లు వితరణ చేసారు. ఎన్ టి ఆర్ చిత్రపటానికి సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు చేతుల మీదుగా పూల మాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా రమణ రాజు మాట్లాడుతూ సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయడానికి అద్భుత నిర్ణయాలు వహించి మద్యపాన రహిత సమాజాన్ని కోరుకునే ప్రజాస్వామ్యవాదులకు ఆదర్శప్రాయంగా అమలుచేసిన ముఖ్య మంత్రిగా చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం విచ్చలవిడి మద్యం అమ్మకాలు జరగడం వలన ఎన్ టి ఆర్ ఆశయాలకు తూట్లు పడుతున్న దుస్థితి వుందన్నారు. మద్యపాన నియంత్రణ కోసం ప్రభుత్వ బడ్జెట్ కేటాయించి మండల కేంద్రాల్లో డీ అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. జగనన్న కాలనీలకు పి ఎం ఎ వై ఎన్ టి ఆర్ నగర్ లుగా మార్చి మారు పేరు పెట్టడం ఎన్ టి ఆర్ ఖ్యాతికి తగదన్నారు. వై ఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం నందు రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్ గృహ కల్పలు నిర్మించినట్టుగా ఎన్ టి ఆర్ పేరిట హౌసింగ్ కాంప్లెక్స్ లు నిర్మించే ప్రణాళిక ను ముఖ్య మంత్రి చంద్రబాబు చేపట్టాలన్నారు. అన్నా క్యాంటీన్ కు ఎన్ టి ఆర్ పేరు చేర్చాలని కోరారు. ఎన్ టి ఆర్ నివాళిగా వృద్దులకు దుప్పట్లు అందించిన నూకరాజు.

# తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీక స్వర్గీయ ఎన్టీఆర్

### - టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు




నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా):తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీక స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించు కొంటూ రామారావు నివాళులు అర్పించారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని తెలుగుదేశం పార్టీని స్థాపించి కూడు గుడ్డ గూడు ప్రతీపేదవాడికి లోటు లేకుండా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి బీసీ లకు రాజకీయ ఎదుగుదలకు స్థానిక సంస్థల లో రిజర్వేషన్ కల్పించి పార్టీ లో కీలకమైన పదవులలో బీసిలను నియమించి, తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని రోమ్ము విరిచి చెప్పే విధంగా అన్ని స్థాయిల్లో అవకాశాలను కల్పించిన మహానుభావుడు అన్న ఎన్టీఆర్ అని ఆయన ఉద్ఘటించారు. బ్రటీష్ కాలం నాటి పట్వారీ వ్యవస్థను రద్దుచేసి, మండల వ్యవస్థను స్థాపించి, ప్రజల వద్దకు పరిపాలన చేరువుచేసి, పార్టీ ఆవిర్భవించగానే మహిళలకు పెద్దపీట వేసి ఉద్యోగాలలో, రాజకీయాలలో, రిజర్వేషన్లు, ఆస్తిలో సమాన హక్కు కల్పించినటువంటి ఘనత అన్న నందమూరి తారక రామారావుకే దక్కిందని ఆయన పేర్కొన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీక స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 29 వర్ధంతి సందర్భంగా తెలుగుజాతి అందరూ ఘనమైన నివాళులు అర్పించాలన్నారు.

# హరిదాసు మంత్రరత్నం సత్యనారాయణ కి చిరు సత్కార్యం, 25 కేజీలు బియ్యం అందజేత



అనపర్తి, జనవరి 18, నిజం చెపుతాం న్యూస్: తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పొలమూరు గ్రామం ఎన్టీఆర్ కాలనీలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని పండగ నెల అంతా హరినామ స్మరణలతో ఆలపించిన హరిదాసు మంత్రరత్నం సత్యనారాయణ కి ఎన్టీఆర్ కాలనీ మహిళలు చిరు సత్కార్యం చేసి 25 కేజీలు బియ్యం అందజేశారు. అనంతరం కాలనీ మహిళలు అందరిని హరిదాసు ఆశీస్సులు అందించారు.

# సబ్బెళ్ళ కృష్ణారెడ్డి మాతృమూర్తి శుక్రవారం రాత్రి కన్నుమూశారు..

### - తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు



అనపర్తి, జనవరి 19, నిజం చెపుతాము న్యూస్:అనపర్తి వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్, రామవరం ఉప సర్పంచ్, వైయస్ఆర్ సీపీ తూర్పు గోదావరి జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి మాతృమూర్తి సబ్బెళ్ళ బాపాయమ్మ గుండెపోటుతో శుక్రవారం రాత్రి మరణించారు. బాపాయమ్మ మృతి పట్ల మాజీ శాసనసభ్యులు, వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.బాపాయమ్మ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియచేసారు. బాపాయమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

# నిరుపేద స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఫ్రెండ్స్



అనపర్తి, జనవరి 19 ,నిజం చెపుతాం న్యూస్: తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పొలమూరు గ్రామంలో మైక్ సతీష్ రెడ్డి హ్యాండీ కీపర్ మూడు చక్రాల మోటార్ సైకిల్ వాహనంపై (కాన్వాసింగ్) చేసే సతీష్ రెడ్డి అనారోగ్యంతో అకాల మరణం చెందాడు. సతీష్ రెడ్డి మరణంతో తన ఫ్రెండ్స్ ఆర్థిక ఇబ్బంది తెలుసుకుని ఆధారం కోల్పోయిన సతీష్ రెడ్డి అమ్మకు తన ఫ్రెండ్స్ రూ 41,11 6 ఆర్థిక సహాయం అందించారు.

# తెలుగుజాతి మరువని నాయకుడు "ఎన్టీఆర్ "..

### - తాత ఆశయ సాధనలో నారా లోకేష్ మార్క్..
### - కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే " పిల్లి "...





కాకినాడ జిల్లా కాకినాడ రూరల్: నిజం బ్యూరో( రామరాజు) జనవరి 18:-...తెలుగుజాతి మరువని నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని అలాగే తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి అని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని నియోజవర్గంలో పలుచోట్ల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలంకరణ చేసి నివాళులర్పించారు. తొలుత ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా సర్పవరం గ్రామంలోని భవన్నారాయణ స్వామి ఆలయం సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి గ్రామ టిడిపి శ్రేణులతో కలసి గజమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళు లు అర్పించారు. తదుపరి సర్పవరం ఎన్టీఆర్ కూడలి వద్ద నున్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎంఎల్ఏ పంతం నానాజీ,కూటమి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి అనంత లక్ష్మి దంపతులు మాట్లాడుతూ...ఎన్టీఆర్ ఆశయ సాధనలో తెదేపా నాయకులు,కార్యకర్తలు అనుక్షణం పనిచేస్తున్నారని తెలిపారు. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన.. మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.బడుగు బలహీన వర్గాలవారికి రాజ్యాధికారంలో.. భాగస్వామ్యం కల్పించిన సమతావాది ఎన్టీఆర్ అన్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంతో ఈసారి చరిత్ర సృష్టించాలని... తాత ఎన్టీఆర్ స్థాపించిన పార్టీకి ఒక రికార్డు సాధించి పెట్టాలని లక్ష్యంగా ఎంచుకున్న జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ ... ఎంతో ప్రణాళికాబద్ధంగా టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారని ఫలితంగా దేశ చరిత్రలో ఏ ప్రాంతీయ పార్టీ కి లేని విధంగా కోటి కి పైగా సభ్యత్వాలు చేపట్టి ఎన్టీఆర్ వర్ధంతి నాటికి కోటి సభ్యత్వాలను నివాళిగా అందించారన్నారు. తెదేపా కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా నారా లోకేష్ కోటి మందికి ఒకేసారి బీమా పాలసీ చేపట్టారని అన్నారు.29 ఏళ్ల గడిచిన ఎన్టీఆర్ స్మృతులు నేటికీ ప్రజల కళ్లఎదుట మెదులుతున్నాయని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మహానుభావుడు.. ఎన్టీఆర్‌ను తెలుగుజాతీ ఎన్నటికీ మరువదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పట్టణం నుండి పల్లెలకు పాకిన అక్రమ రిజిస్ట్రేషన్ దందా

### - అధికార పార్టీ అండ ఉందనే కబ్జా చేశాడా?




ఆదోని జనవరి 18 ఆదోని మండలం పెసల బండ జనసేన నాయకుడు చాకలి సిద్ధ తమ్ముడు చాకలి కౌలుట్లయ్య పెసల బండ గ్రామంలో అవినీతికి పాల్పడుతున్నాడని కొందరు ప్రజలు ఆరోపిస్తున్నారు కౌలుట్లయ్య గత ప్రభుత్వంలో వాలంటరీగా పని చేస్తున్న సమయంలో ఎచ్ తిక్కా రెడ్డి అనే వ్యక్తితో పెన్షన్ వచ్చిందని వేలిముద్ర వేయించుకొని వాళ్ల అకౌంట్లో దాదాపు 80 వేల రూపాయలు హైదరాబాదులో నివాసంఉంటున్న తన తన స్నేహితుడికి బదిలీ చేయించి మళ్లీ తన స్నేహితుడి ఫోన్ పేద్వారా తిరిగి డబ్బులు వేయించుకున్నాడని కొద్దిరోజుల క్రితం ఎచ్ తిక్క రెడ్డి బ్యాంకుకు వెళ్లి విషయం తెలుసుకున్నాడని బ్యాంకు వాళ్లు పోలీసులకు ఫిర్యాదు చేయమని చెప్పడంతో బాధితుడు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కౌలుట్లయ్యను స్టేషన్ కు పిలిపించి తమదైన పద్దతిలో విచారించగా తప్పు ఒప్పుకోవడంతో తిక్కారెడ్డికి 80 వేలు రూపాయలు తిరిగి ఇప్పించినట్లు సమాచారం మళ్లీ కొద్ది రోజుల తర్వాత శెట్టిబలిజ నాగిరెడ్డి భార్య శెట్టిబలిజ జయమ్మ పెన్షన్ కు వేలి ముద్ర వేయించుకొని ఆమె ఖాతాలో హౌసింగ్ బిల్లుకు సంబంధించిన 30 వేల రూపాయలను కౌలుట్లయ్య తన ఖాతాకు బదిలిచేయించుకున్నాడని కొద్దిరోజుల తర్వాత భాదితురాలు హౌసింగ్ బిల్లు పడలేదని హౌసింగ్ అధికారులను నిలదీయగా వాళ్లు బిల్లు మీ బ్యాంక ఖాతాలో జమ అయ్యిందని మీరు తీసుకున్నట్లు చూపిస్తుందని చెప్పడంతో అనుమానం వచ్చిన బాధితురాలు బ్యాంకులో వెళ్లి విచారించగా బ్యాంకు వారు మీ ఖాతా నుండి కౌలుట్లయ్య ఖాతాకు బదిలీ అయ్యిందని చెప్పడంతో కంగుతిన్న బాధితురాలు ఇంటికెళ్లి నిలదీసినట్లు సమాచారం తర్వాత తన అన్న సిద్ధ అండ చూసుకొని మరో అవినీతికి తెరలేపి అద్దె ఇచ్చిన కురువ వగ్గాని మల్లయ్య కుమారులకు చెందిన ఉమ్మడి ఇంటిలో దాదాపు ఆరు సంవత్సరాలు గా బాడుగకు ఉంటున్నాడని అదే ఇంటిని ఏవిదంగా నైనా కబ్జా చేయాలనే ప్రయత్నంలో గత ప్రభుత్వంలో వాలంటీర్ గా ఉన్న కౌలుట్లయ్యతన పేరు మీద పంచాయితీ పన్ను చెల్లించి రసీదు తీసుకున్నాడని అనంతరం గత డిసెంబర్ నెలలో తన భార్య అయిన చాకలి లక్ష్మీ పేరుతో దాన సెటిల్మెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. తర్వాత ఫైనాన్స్ లోను కోసం ప్రయత్నాలు చేశాడని అంతలోపు విషయం అనోట ఈ నోటా బయటికి పొక్కడంతో కురువ వగ్గాని శ్రీనివాసులు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈసి చెక్ చేసుకోగా అందులో భార్య పేరు ఉండగా మరుసటి రోజు కౌలుట్లయ్యను ఇంటికి పిలిపించి ఎందుకు ఇలా చేశావని నిలదీయగా నేను చేయలేదు అని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశాడని భాదితులు శుక్రవారం సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ఉన్న డాక్యుమెంట్ రైటర్ తో వాదనలు చేయడంతో అవినీతికి పాల్పడినట్లు కౌలుట్లయ్య ఒప్పుకొని రిజిస్ట్రేషన్ రద్దు పరచేందుకు అంగీకరించినట్లు సమాచారం కింది స్థాయిలో ఉండే కొందరు అధికారులు చేసే అవినీతి అక్రమాల వల్ల ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్ల దందా సాంప్రదాయం పట్టణాల నుండి పల్లెలకు పాకిందని ప్రజలుగుసగుసలాడుతున్నారు


అన్న సహకారంతో తమ్ముడు కబ్జానా?

# ఇంచార్జ్ మంత్రుల పనితీరులో మంత్రి వాసంశెట్టి సుభాష్‌కి మొదటి స్థానం

### - శభాష్ సుభాష్ అంటూ సీఎం కితాబు...



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)జనవరి 18..చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంచార్జ్.. నిజం చెపుతాం న్యూస్..సీఎం చంద్రబాబు శుక్రవారం తన నివాసంలో ఇంచార్జ్ మంత్రులకు, ఎంపీలకు, పార్టీ జోనల్ ఇన్చార్జ్ లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు కేటాయించిన జిల్లాలలో మంత్రులు ఎన్ని పర్యాయాలు పర్యటించారు, అలాగే ఆయా జిల్లాలలో ప్రభుత్వ పథకాల అమలు తీరు, టిడిపి సభ్యత్వ నమోదు, ఇన్చార్జ్ మంత్రులు పనితీరు తదితర విషయాల చర్చించారు. ఈ నేపథ్యంలో సీఎం మంత్రులకు ర్యాంకులు కేటాయించారు. ఈ ర్యాంకుల కేటాయింపులో కృష్ణ జిల్లాకు మొదటి స్థానం దక్కింది. ఈ సందర్భంగా ఈ జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా వ్యవహరిస్తున్న కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. నిరంతరం ప్రజలతో ఉంటూ, సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ క్షణం తీరిక లేకుండా ప్రజా సేవ చేస్తున్న మంత్రి సుభాష్ కి ప్రథమ స్థానం దక్కడం పట్ల నియోజవర్గ ప్రజలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుభాష్ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి పనిని తనదైన శైలిలో సమర్థవంతంగా నిర్వహించే మంత్రి సుభాష్ కి పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేస్తున్నారు.

# తెలుగు ప్రజలకు స్ఫూర్తి ఎన్టీఆర్...

### - కాకినాడలో ఘనంగా వర్ధంతి వేడుకలు..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 18:- ..తెలుగు ప్రజలకు స్ఫూర్తి ప్రదాత,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకే దక్కిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), తెదేపా జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ పేర్కొన్నారు. దివంగత ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు, పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తి, పేరాబత్తుల రాజశేఖర్ తదితరులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, జిల్లా పరిషత్ సెంటర్ నందు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శాంతినగర్లో పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వద్ద బసవతారకం, రామారావు బస్ షెల్టర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్, వనమాడి కొండబాబులు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న ఎన్టీఆర్ మాటలు నేటికి ఆచరణీయమని, మరణం లేని మహా పురుషుడన్నారు. తెలుగు చరిత్ర ఉన్నంతకాలం ఎన్టీఆర్ గుర్తుంటాడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, సుంకర పావని తిరుమల కుమార్, నులుకుర్తి వెంకటేశ్వరరావు, గదుల సాయిబాబా, కొల్లాబత్తుల అప్పారావు, ఎండి తాజుద్దీన్, ఎండి ఆన్సర్, బోళ్ల కృష్ణ మోహన్, అమన్ జైన్, బలసాడి రంగారావు, తుమ్మల సునీత, రమేష్, సికోటి అప్పలకొండ, బంగారు సత్యనారాయణ, ఎవిడి మెంటారావు, గెద్దం పూర్ణ చంద్రశేఖర్, చింతలపూడి రవి, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర...స్వచ్ఛత దివస్ కార్యక్రమం ప్రజలకు ఉపయోగకరం



బాపట్ల (నిజం చెపుతాం)కర్లపాలెం మండలం స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛత దివాస్ కార్యక్రమం నల్లమోతువారిపాలెం గ్రామంలో జరిగిన అవగాహనా ర్యాలీలో పాల్గొని గ్రామంలోని వీధులను మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలియ జేసి, ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను మరియు ప్లాస్టిక్ వస్తువుల నిషేధం యొక్క ఆవశ్యకతను వివరించిన ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు. గ్రామంలో స్వచ్ఛత ర్యాలి అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే జారీచేయబడిన విధంగా గ్రామస్తులు మరియు సచివాలయం సిబ్బంది చేత స్వచ్ఛత దివాస్ యొక్క ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తుల కోరిక మేరకు సెక్రటరీ పి వేంకటేశ్వర రావు మరియు గ్రామ పెద్దలతో కలిసి గ్రామానికి బయట ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు ను కూడా సందర్శించి, డంపింగ్ యార్డు నిర్వహణకు సరైన పద్ధతిలో తీసుకోవలసిన చర్యలపై తగు సూచనలు సలహాలు ఇచ్చిన ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావుఈకార్యక్రమంలో గ్రామ టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న, జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## వాడ వాడలా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రా



పార్వతీపురం, జనవరి 18(నిజం చెపుతాం ప్రతినిధి) : స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున శనివారం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మూడవ శనివారం నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా నలుమూలల కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి సాలూరులో శ్రీకారం చుట్టగా, రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి గుమ్మలక్ష్మీపురంలోను, పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర పార్వతీపురంలో, పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ పాలకొండ నగర పంచాయతీలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ జియమ్మ వలస మండలం కుదమ పంచాయతీ పెద కుదమ గ్రామంలో పాల్గొనగా జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్ రాష్ట్ర మంత్రివర్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల నోడల్ అధికారులుగా ఉన్న జిల్లా అధికారులు ఆయా మండలాల్లో పాల్గొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రతి గ్రామం ఆరోగ్యవంతంగా ఉండేందుకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రా అవసరమని అన్నారు. వీధులు, కాలువలు పరిశు భ్రంగా ఉండాలని సూచించారు. గ్రామ సచివాలయం పరిధి నుండి కార్యక్రమాలు జరిగాయి.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అనపర్తి లో ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి




అనపర్తి, జనవరి 19, నిజం చెబుతాము న్యూస్ : భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారని.. ఈరోజు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని మైదికూరు లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తున్నారని, అనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.. అనపర్తి గ్రామం దేవిచౌక్ లో పారిశుద్ధ కార్మికులకు దుస్తులు, మాస్కులు, గ్లౌజులు పంపిణీ చేసి పారిశుద్ధ్య కార్మికులతో కలిసి రోడ్లను శుభ్రం చేశారు.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడి నల్లమిల్లి గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా పచ్చదనం పరిశుభ్రత, వన సమారాధన, ఇంకుడు గుంటలు వంటి అనేక పథకాలను ప్రారంభిస్తే అప్పట్లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం హేళన చేసిందని.. దాని విలువ తెలిసిన ప్రస్తుత భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా అటువంటి కార్యక్రమాలను ప్రారంభించడం శుభపరిణామని, ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో తమ వంతు బాధ్యత చేపట్టాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు...

## జేసీబీ తగలడంతో బాలుడికి తీవ్రగాయాలు




**- కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటున్న పసిబాలుడు**

**- జగనన్న కాలనీలలో నిబంధనలు తుంగలో తొక్కుతున్న కాంట్రక్టర్**

ఆదోని జనవరి 18 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) పట్టణ సమీపంలో నిర్మాణం జరుగుతున్న జగనన్న కాలనీలో శనివారం ఉదయం విషాద ఘటనచోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే ఇంటి నిర్మాణ పనులు చేస్తున్న సమయంలో కూలీలకు సంబంధించిన 9 నెలల నీరజ్ అనే పసిబాలుడు పక్కన అడుకుంటుండగా జేసీబీ డ్రైవర్ గమనించకుండా జేసీబీ ముందు టైరు ఎక్కించడంతో తీవ్రగాయాలు అయ్యాయని వెంటనే బాలుడిని ఆదోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు బాలుడిని పరిశీలించిన డాక్టర్లు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీ చేశారు ప్రస్తుతం బాలుడు కోలుకుంటున్నట్లు దగ్గరి బంధువులు తెలిపారు అయితే కాంట్రాక్టర్ పని ప్రదేశంలో నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని పలువురు ఆరోపిస్తు న్నారు గతంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఇతర రాష్ట్రాల వలస కూలీలు ప్రమాదాలవల్ల ప్రాణాలు సైతం కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని కొన్ని వేల కిలోమీటర్ల ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కూలీలకు ఎలాంటి భద్రతా సౌకర్యాలు కల్పించకుండా కూలీలతో నిర్మాణం పనులు చేయిస్తున్నారని అలాగే పనుల్లోబాల కార్మిలతో సైతం పనులు చేస్తున్న కార్మిక శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేద విమర్శలు వినిపిస్తున్నాయి కావున ఇప్పటికైనా సంబంధం అధికారులు అటువైపు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు

# పండుగల సందర్బంగా ఏపీలో దుమ్ము లేపిన కోడిపందాలు





**- నేతల కనుసన్నల్లోనే కోడి పందాలు షురూ..!**

**- గోదావరి జిల్లాలో సుమారు రూ.700 కోట్లు పైనే చేతులు మారినట్లు అంచనా...**

### కోడి పందాలను స్వయంగా వీక్షించిన పలువురు నేతలు

ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని పెదామిరంలో జరిగిన కోడి పందేలను ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఎంపీ పుట్టా మహేష్, పలువురు ఎమ్మెల్యేలు వీక్షించగా... బాపట్లలో జరిగిన కోడి పందేలను మంత్రి సత్యప్రసాద్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు, మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ తిలకించారు. దేగాపురంలో కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, తణుకులో ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ, తాడేపల్లిగూడెంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, సీసలిలో ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, దెందులూరులో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఈ జాబితాలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.ఇదే క్రమంలో.. కైకలూరులో నిర్వహించిన కోడి పందేలను మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ మహేష్ యాదవ్, ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ తిలకించారు. కోనసీమ జిల్లాలోని ముమ్మిడివరంలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ లు దగ్గరుండి పర్యవేక్షించారు.

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా):ఏపీలో ఈ ఏడాది కోడి పందేలు పెద్ద ఎత్తున నిర్వహించినట్లు సమాచారం. చాలా కాలం తర్వాత కోస్తాంధ్ర జిల్లాల్లోని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కోడి పందాలు పెద్ద ఎత్తున నిర్వహించారనే విషయం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.హైకోర్టు ఆదేశాలు, పోలీసుల ఆంక్షలు తుంగలోకి తొక్కడం హాట్ టాపిక్ గా మారింది. హైకోర్టు ఆదేశాలు, పోలీసుల ఆంక్షలు ఉన్నప్పటికీ ప్రధానంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, డిప్యూటీ స్పీకర్ మొదలైన నేతలు స్వయంగా ఈ కోడి పందాల కార్యక్రమాల్లో పాల్గొనడం గమనార్హం..! ఇందులో భాగంగా పలు ప్రాంతాల్లో నేతలు కోడి పందాల కార్యక్రమంలో హల్ చల్ చేసినట్లు తెలుస్తోంది. వీరిలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కోడి పందేలు సందడి చేశాయి. ఈ మధ్య కాలంలో ఎప్పుడూ లేనంతగా పెద్ద ఎత్తున జరిగినట్లు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పందాల్లో వందల కోట్లు చేతులు మారాయని భహిరంగంగా పలువురు వ్యాఖ్యానించగా, ఇందులో భాగంగా.. పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు రూ.700 కోట్లు పైనే చేతులు మారినట్లు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా పెద అమిరం, సీసలి, మహదేవపట్నం, దేగాపురం, కామవరపుకోట, దెందులూరు, కలిదిండి తదితర ప్రాంతాల్లో భారీ బరులు ఏర్పాటు చేయగా.. ఇక్కడ డబ్బు ప్రవాహం వరదలా ప్రవహించడం, ఈ కోడి పందాలకు తోడు గుండాట, పేకాట మొదలైన జూద క్రీడలు నిర్వహించడం గమనార్హం. ఇక ఈస్ట్ విషయానికి వచ్చేసరికి.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీగా బరులు ఏర్పాటు చేశారు. మురమళ్ల, కడియం, గోపాలపురం, గురజానపల్లి, కరప, పిఠాపురం, మండపేట, అమలాపురం, పి.గన్నవరం, రాజోలు, కొత్తపేట, గోకవరం, ఆత్రేయపురం, సఖినేటిపల్లి తదితర ప్రాంతాల్లో ఈ జూదాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సమయంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కోడి పందేలు, గుండాట, ఇతర జూద క్రీడలతోపాటు మద్యం వ్యాపారం అన్నీ కలిపి పండుగ మూడు రోజుల్లో దాదాపు రూ.1,500 కోట్ల లావాదేవీలు జరిగినట్లు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా కూరగాయల సంచుల్లో నోట్ల కట్టలు తీసుకుని పలువురు పందేలకు రావడం గమనార్హం.

# జగ్గంపేటలో ఘనంగా ఎన్.టి.ఆర్ వర్ధంతి...

**- టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి నివాళులు అర్పించిన టిటిడి బోర్డు సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ...**

**- భారీ అన్న సమారాధన ...**

కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 18:-...తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని జగ్గంపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయం లోను, జగ్గంపేట సెంటర్లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక జగ్గంపేట సెంటర్ వద్ద ఉన్న ఎన్.టి.ఆర్ విగ్రహం వద్దకు వెళ్ళి పూలమాలలు వేసి, నివాళు లు అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. అందరితోపాటు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూర్చుని భోజనం చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు ఎన్.టి.ఆర్ అన్నారు. రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలుగుదేశంపార్టీ స్థాపించిన 9 నెలల లోనే అధికారంలోకి వచ్చిన మహా నాయకుడు



ఎన్.టి.ఆర్ అన్నారు. ముసలి వారికి, భర్త చనిపోయిన అక్క చెల్లెమ్మలకు ఫించను పథకాన్ని తీసుకువచ్చిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ అన్నారు. మహిళలకు ఆస్థిలో హక్కు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ వంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. 'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు' అని ఎన్.టి.ఆర్ విశ్వసించిన సిద్ధాంతాన్ని ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు. ఆయన స్ఫూర్తితో జగ్గంపేట నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని ఇంకా గ్రామాల్లో సాగునీరు త్రాగునీరు, విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కార్పొరేట్ స్థాయి హాస్పిటల్ తీసుకొచ్చేందుకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు కి నివేదికలు పంపించామని ఆయన మనకు అన్ని విధాలా సహకరించడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి



ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పుష్కర ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ ఆ డబాల భాస్కరరావు, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, కన్నబాబు, భరత్ బాబు, మంగ రౌతు రామకృష్ణ, జీను మణి బాబు, పాంద్రంకి రాంబాబు, కందుల చిట్టిబాబు, భారతీయ ధర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, యర్రంశెట్టి బాబ్జి, దాసరి సీతారామకృష్ణ, కంచుమర్తి రాఘవ, సుంకవిల్లి రాజు, దాపర్తి సీతారామయ్య, పాఠం శెట్టి మురళీకృష్ణ, కుంచే తాతాజీ, సర్పంచులు అడబాల ఆంజనేయులు, భూసాల విష్ణు, సర్వసిద్ధి లక్ష్మణరావు, యల్లమిల్లి సీఎం, పెనుమర్తి భాస్కరరావు, పంచికట్ల రామకృష్ణ యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు నకిరేడ్డి సూర్యవతి, పోలినాటి ధర్మానందకుమారి, గెద్దాడ సత్య వేణి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన వాతావరణంతోనే ప్రజారోగ్యం,...

**- పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు...**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్( కరప ) నిజం బ్యూరో( రామరాజు) జనవరి 18:-...స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం కరప మండలం కరప గ్రామంలోని మార్కెట్ సెంటర్ వద్ద నుంచి మెరక వీధి మీదుగా నిర్వహించిన స్వచ్ఛత ర్యాలీలలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా పంచాయతీ అధికారి వి.రవి కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కరప ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం భవిష్యత్ తరాలకు అందించవచ్చున్నారు. ఈ స్వచ్ఛ కార్యక్రమంలో జిల్లాలో అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయ ప్రాంతాల్లో



చెత్తకుప్పలు, పిచ్చి మొక్కలు తొలిగించడం, మురికి కాలువలు శుభ్రం చేయడం, బస్టాండ్లు, మార్కెట్ సెంటర్లు ఇతర ప్రధాన కూడళ్లను శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ఇంకా నుంచి ప్రతి నెల మూడో శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం అందరూ తమ వంతు బాధ్యతగా భావించి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా



స్వచ్ఛతపై మరింత అవగాహన పెంపొందించుకోని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కడప ఎంపీపీ పీ.శ్రీలక్ష్మి, గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, ఎంపీడీవో ఎం.అనుపమ ఇతర అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం మంత్రి సుభాష్




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా ఇంచార్జ్.. జనవరి 18.నిజం చెపుతాం న్యూస్.. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ... స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వము అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత వాసంశెట్టి సత్యం,ఆర్డిఓ అఖిల, మున్సిపల్ చైర్ పర్సన్ జి.శ్రీదేవి కమిషనర్ నాయుడు కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం... రంగారావు



బాపట్ల జిల్లా (నిజం చెపుతాం)బాపట్ల పట్టణంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా ఈ నెల 16వ తేదీ నుండి ఫిబ్రవరి 15వ తేదీ వరకు రోడ్డు ప్రమాదాల నివారణకై అవగాహన సదస్సు నిర్వహిస్తున్న బాపట్ల రవాణా శాఖా కార్యాలయం వారు తెలిపి అంబేద్కర్ సర్కిల్ సెంటర్లో అవగాహన కార్యక్రమంలో ప్రజలతో కలిసి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది రంగారావు, ప్రసన్నకుమారి, కిషోర్ బాబు, అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు

# విశాఖ వెబ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (విశాఖపట్నం):విశాఖ వెబ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (%ఎఔజీఔూ%) ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని అధ్యక్షులు శేశెట్టి రామకృష్ణ అన్నారు. ఇప్పటివరకు 36 మంది జర్నలిస్టులు తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారని, సంఘం ప్రధాన ఉద్దేశ్యం వెబ్ జర్నలిస్టులకు వృత్తిపరంగా , శిక్షణ, మరియు సమస్యల పరిష్కారానికి అవసరమైన మద్దతును అందించడం, ఈ కార్యక్రమం ద్వారా సభ్యులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు, శిక్షణా కార్యక్రమాలు, లభించనున్నాయని సంఘం అధ్యక్షుడు శెశెట్టి రామకృష్ణ తెలిపారు. "వెబ్ జర్నలిజం" ప్రాముఖ్యత పెరుగుతున్న ప్రస్తుత కాలంలో, వెబ్ జర్నలిస్టుల హక్కులను కాపాడేందుకు మరియు వారికి అవసరమైన వనరులను అందించేందుకు ఈ సంఘం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన స్పందన మరింత ఉత్సాహాన్ని కలిగించింది" అని ఆయన తెలిపారు. సభ్యత్వం పొందడానికి మరియు ఇతర వివరాలకు, ఆసక్తి గల జర్నలిస్టులు %8)6302775859 / 7661829924/ 92915251478)% ద్వారా సంప్రదించవచ్చని "విశాఖ వెబ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్" తెలిపింది.

# బాపట్ల ఎంపీ కార్యాలయంలో ఎన్టీఆర్ 29వర్ధంతి కార్యక్రమం



బాపట్ల (నిజం చెపుతాం)తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా లిబాపట్ల పార్లమెంట్ సభ్యులు మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ లి ఆదేశానుసారం బాపట్ల పార్లమెంట్ సభ్యుల వారి కార్యాలయంలో తెలుగదేశం పార్టీ నాయకులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమం కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# స్వచ్ఛ కాకినాడలో అందరూ భాగస్వాములు కావాలి

**- స్వచ్ఛ ఆంధ్ర %-%స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో కమిషనర్ భావన ఐఏఎస్**

**- ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలి %-% కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 18:-..రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రారంభించిన స్వచ్ఛ ఆంధ్ర %-%స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో నగరప్రజలందరూ భాగస్వాములు కావాలని, మన కాకినాడను పరిశుభ్రమైన నగరంగా ఉంచాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ అన్నారు. ప్రతినెలా మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర%-% స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలనే ఆదేశాల మేరకు శనివారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం నెలకు ఒక అంశాన్ని ఎంచుకుని ఈ స్వచ్ఛ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. 'న్యూ ఇయర్%-%క్లీన్ స్టార్ట్' అనే ప్రత్యేక అంశంతో ఈ జనవరి నెల స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహిస్తామని కమిషనర్ భావన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి పంతం నానాజీ మాట్లాడుతూ..



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అలాగే కాకినాడ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే నగరవాసులు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు బదులుకుగా మార్కెట్‌కు సంప్రదాయ క్లాత్ సంచులు తీసుకువెళ్లాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేలా నగరపాలక అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా నగరపాలక అధికారులు, సిబ్బంది, సచివాలయం, పారిశుధ్య సిబ్బంది ఇలా అందరితో కమిషనర్ భావన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీగా కొండయ్యపాలెం ఫ్లైఓవర్ సెంటర్ సమీపానికి వెళ్లి అక్కడ మానవహారం నిర్వహించారు. అలాగే నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట రహదారిని శు




భ్రపరిచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ మనోహర్, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఈ కామేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, టీపీఆర్వో శైలజ, మేనేజర్ సత్యనారాయణ, ఆర్ఓ శిరీష్ ఇలా అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో..మరోవైపు నగరంలోని అన్ని సచివాలయాల పరిధిలోనూ ఉదయం ఏడు గంటలకు స్వచ్ఛ ఆంధ్ర%-% స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో భాగంగా వీధులు, డ్రెయిన్లు, టాయిలెట్లను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయి. వార్డు సచివాలయాల సెక్రటరీలు, ఎమినిటీస్, వెల్ఫేర్ సెక్రటరీలు, ఇలా సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# కనుల పండుగగా పట్నాల వారి ఆత్మీయ కుటుంబ సమ్మేళనం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కపిలేశ్వరపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా ఇంచార్జ్.. జనవరి 18..నిజం చెపుతాం న్యూస్...కపిలేశ్వరపురం మండలం మాచర గ్రామానికి చెందిన స్వర్గీయ పట్నాల సూర్యప్రకాశరావు ,సూర్యకాంతం దంపతుల కుటుంబీకులు శుక్రవారం ఆత్మీయ కుటుంబ సమ్మేళనం నిర్వహించారు. కుమారులు, కుమార్తెలు, కోడళ్ళు, అల్లుళ్ళు, మనవళ్ళు, మునిమనవాళ్ళతో కలిసి మూడు తరాలకు చెందిన 72 మంది కుటుంబ సభ్యులు ఒకే చోట చేరి సరదాగా గడిపారు.ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన పట్నాల జానకిరామయ్య, మల్లీశ్వరి దంపతులకి కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా జానకిరామయ్య మాట్లాడుతూ...ఉదయం లేచిన దగ్గర నుండి ఉరుకులు పరుగులతో కూడిన నేటి జీవితంలో సంక్రాంతి సందర్భంగా తమ కుటుంబ సభ్యులను ఒక చోటకు చేర్చాలని భావించినట్లు పేర్కొన్నారు. వెంటనే కార్యాచరణకు పూనుకుని కుటుంబ సభ్యులను సమావేశం పరచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు.మూడు తరాల కుటుంబ సభ్యులు ఒకచోట చేరడంతో అందరి మోముల్లో ఆనందం వెల్లివిరిసింది.అనుబంధం,ఆప్యాయతల విలువల తగ్గిపోతున్న నేటి తరుణంలో పట్నాల వంశీయులు నిర్వహించిన ఈ కార్యక్రమం పట్ల పలువురు గ్రామస్తులు అభినందనలు తెలియజేసారు.



# బిక్కవోలు మండల పరిషత్ కార్యాలయంలో "కిషోరి వికాసం" శిక్షణా కార్యక్రమం

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 18తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండల పరిషత్ కార్యాలయంలోశనివారం ఉదయం 10 గంటలకు"కిషోరి వికాసం" ఒకరోజు శిక్షణా కార్యక్రమం పిడి ఐసిడిఎస్ రాజమహేంద్రవరంకే విజయ కుమారి మరియు బిక్కవోలు మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు బాల్యవివాహాలు బాలల హక్కులు,ఫోక్స్ చట్టాలపై వివరణ ఇచ్చారు, అనంతరం మండల అభివృద్ధి అధికారి వి శ్రీనివాస్ బాల్య వివాహాల నిర్మూలన విషయమై మాట్లాడారు,బిక్కవోలుతాసిల్దార్ బి ఎస్ వి వి కృష్ణ బాలికలపై జరుగుచున్న అత్యాచారాలనిర్మూలన పై మాట్లాడారు. బిక్కవోలు విస్తరణాధికారి యన్.జాన్ మిల్టన్ మండల స్థాయిలో శిక్షణ పొందిన వారు ఆయా గ్రామాలలో కిషోరి వికాసం గ్రామస్థాయి కమిటీలు ఏర్పడి పిల్లలకు తల్లిదండ్రులకు అవగాహన



కల్పించవలసిందిగా పంచాయతీ కార్యదర్శులను కోరారు.

జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన గ్రేడ్ వన్ సూపర్వైజర్ యు పద్మ బాల్యవివాహాలపై అనర్థాలు మరియు పిల్లలకు న్యూట్రిషన్ పై అవగాహన కల్పించాలని తెలిపారు జిల్లా కార్యాలయం నుండి వచ్చిన ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్ఐసి జి క్రాంతి లాల్ మరియు ప్రొటెక్షన్ ఆఫీసర్ డిసిపియు రాజమహేంద్రవరం ఆర్ అనంత ప్రదీప్ ఈ శిక్షణకు కావలసిన వీడియో క్లిప్పింగ్స్ మరియు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలంలో గల అన్ని గ్రామాల నుండి గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, మహిళా వార్డు నెంబర్లు, అంగన్వాడి టీచర్లు , స్కూల్ టీచర్లు, ఏఎన్ఎంలు, వివో మెంబర్లు, మహిళా పోలీసులు, ఎన్జీవోస్, మండల స్థాయి అధికారులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలి...

**- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాసు.**

నేరేడుచర్ల, జనవరి, 18( నిజం చెపుతాం న్యూస్):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాసు అన్నారు. శనివారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన రైతు సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత 52 రోజులుగా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను చట్టబద్ధం చేయాలని అమరణ -నిరాహార దీక్ష చేస్తున్న జగ్జీత్ సింగ్ కు ఏదైనా జరిగితే కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్పొరేట్ శక్తులకు కట్టే పన్నులను మినహాయింపు ఇస్తూ. రైతన్నలకు మాత్రం గిట్టుబాటు ధర కావాలంటే మొండి చెయ్యి చూపించడం సరికాదన్నారు. చాలా మంది రైతులకు రుణమాఫీ అందక ఇబ్బందులు పడుతున్నారని




వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. ధనుంజయనాయుడు, రైతు సంఘం మండలాధ్యక్షుడు కత్తి శ్రీనివాస్ రెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, నాయకులు భరత్, వెంకట్ తదితరులు ఉన్నారు.

# వాసవి క్లబ్ జిల్లా డిస్ట్రిక్ట్ ఇంచార్జిగా వీరవెల్లి శ్రీలత

**- నియామకం పత్రం అందజేసిన వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి.**

నేరేడుచర్లజనవరి ,18 ( నిజం చెపుతాం న్యూస్ ):వాసవి క్లబ్ సాంప్రదాయాలు, పండుగల నిర్వహణ జిల్లా ఇంచార్జిగా పట్టణానికి చెందిన వీరవెల్లి శ్రీలత నియమిస్తూ వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో ఈమె గత పది సంవత్సరాలుగా వాసవీ క్లబ్లో విశేష రీతిలో సేవలందిస్తూ అవార్డులు కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా శీలత మాట్లాడుతూ తన ఎంపికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



# భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి.. ముదాం మల్లేష్



యాదగిరిగుట్ట, జనవరి18 (నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం కాచారంలో ప్రభుత్వభూమి సర్వే నెంబర్ 423లో సాదువెల్లి గ్రామంలో సర్వేనెంబర్ 65,64 లో ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ జోన్ లో భూములు అన్యాక్రాంతము కాకుండచూడగలని, భూ అక్రమానలో ప్లాట్లు చేసి క్రయ,విక్రయాలు జరిపిన భూములపై చట్టపరమైన విచారణ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని శక్తి బ్లైండ్,డిజేబుల్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు మూదం మల్లేశం శనివారం యాదగిరిగుట్ట నాయబ్ తాసిల్దార్ నరసింహారావుకి వినతి పత్రం అందజేశారు. గతంలో భూ ఆక్రమణలు జరిగాయని అనేక ఫిర్యాదులు చేసిన చర్యలు ఎందుకు తీసుకోలేదో దానికి సంబంధించిన కారణాలు సమాచార హక్కు చట్టం ద్వారా తెలపాలని దరఖాస్తుఅందజేశారు.ఈ కార్యక్రమంలో జాలిగం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిగుటీవీ మరియు సింధు హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్

హుజూర్ నగర్ జనవరి 18 నిజం చెపుతాం న్యూస్ ప్రజలకు ఎంతో ఉపయోగకరం–వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డిశనివారం హుజూర్ నగర్ టౌన్ హాల్ లో జరిగిన ఉచిత మెగా హెల్త్ క్యాంపులో హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతీ సంపత్ రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ బిగ్ టీవీ యాజమాన్యం మరియు సింధు హాస్పిటల్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా క్యాంప్ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, సమాజం లో జరుగుతున్న అవినీతిని అక్రమాలను వెలికే తీయడంతో పాటు, పేద ప్రజలకు తమ వంతు సాయం చేయాలని సదుద్దేశంతో బిగ్ టివి వారు ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, రాష్ట్రంలో 160కు పైగా ఇటువంటి క్యాంపులు ఏర్పాటు చేసిన బిగ్ టీవీ యాజమాన్యానికి, మరియు వారికి సహకారం అందించిన హుజూర్ నగర్ సింధు హాస్పిటల్ యాజమాన్యం మరియు స్టాఫ్ మెంబర్స్ కు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇదే విధంగా రాబోయే రాష్ట్రంలో అత్యంత వైభవంగా జరగనున్న మేళ్లచెరువు జాతరలో కూడా ప్రజలకు అందుబాటులో మెగా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సింధు హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు ఈ కార్యక్రమంలో బిగ్ టివి జిల్లా స్టాపర్ పుల్లారావు, హుజూర్ నగర్ నియోజకవర్గ బిగ్ టివి రిపోర్టర్ వెంకటరెడ్డి, సింధు హాస్పిటల్ డాక్టర్స్ కార్తీక్ గోపతి ,సింధు మన్నే, రెడ్డి వినయ్ కుమార్, నరసింహారెడ్డి వెన్నెపూస, కౌన్సిలర్లు గాయత్రి భాస్కర్, వెల్దండ సరిత వీరారెడ్డి , 24వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎడ్ల విజయ్, 25వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుపాటి బాబురావు, రెడపంగు రాము, కస్తాల సైదులు, గోట్టెముక్కుల రాములు, పిల్లి శివశంకర్ ,పార.సాయి నాయుడు, పగిడి నాగేంద్రబాబు , పట్టేటి శ్రీకాంత్ ,ఉండేటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు



## నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు టిడిపి శ్రేణులు

హుజూర్ నగర్ జనవరి 18 నిజం చెపుతాం న్యూస్నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా హుజూర్ నగర్ లో ఘన నివాళులు అర్పించిన టిడిపి నల్లగొండ పార్లమెంట్ ఆడహక్ కమిటీ సభ్యులు బెల్లంకొండ రామజోగి,ఎస్ కె, అలీ టీడీపీ శ్రేణులుహుజూర్ నగర్ పట్టణం లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి తదితర హుజూర్ నగర్ పట్టణ ప్రాంతాల్లో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించి తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ తెలుగు జాతి మరచిపోలేని అక్షరాలు ఎన్టీఆంసూర్యచంద్రులు ఉన్నంతకాలం గుర్తుండిపోయే మహానుభావుడు రామారావు సమాజమే దేవాలయం–ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ నినదించారునాడు ఎన్టీఆర్ ఇచ్చిన రూ.35 పింఛన్ నేడు సీఎం చంద్రబాబు రూ.4వేలు చేసి ఇస్తున్నారుఅభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతుందిఈ కార్యక్రమంలో గార్లపాటి శ్రీనివాస్, యలక వెంకటేశ్వర్లు గౌడ్, అయిల వెంకన్న పొందురి సత్యనారాయణ, సోమయ్య, ఆర్ లింగయ్య ఆవులపాటి శీను కొమ్మరాజు అంజి నేలపట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## నిజం చెపుతాం న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై ఐ.ముత్తయ్య



హుజూర్ నగర్ జనవరి 18 నిజం చెపుతాం న్యూస్హుజూర్ నగర్ ఎస్సై కార్యాలయంలో హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో 2025 నూతన సంవత్సర నిజం చెపుతాం న్యూస్ క్యాలెండర్ ను ఎస్సై ఐ ముత్తయ్య ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అక్షరంతో సమాజ సేవ చేస్తున్న నిజం చెపుతాం న్యూస్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ప్రజలకు ప్రభుత్వానికి వారధిలో పనిచేస్తుందని సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎస్సై ఐ ముత్తయ్య మరియు హుజూర్ నగర్ నిజం చెపుతాం న్యూస్ ప్రతినిధి బండి నాగేశ్వరరావు పాల్గొన్నారు

## మతిస్థిమితం లేని వ్యక్తి ఆశ్రమానికి తరలింపు...

**- చొరవచూపిన అధికారులు, జర్నలిస్ట్..**

సూర్యాపేట జిల్లా : గత కొన్ని నెలలుగా మతిస్థిమితం లేని వ్యక్తి సూర్యాపేట పట్టణంలోని శాంతి నగర్ రిలయన్స్ (జియో) బంక్ పక్కన ఉన్న చెట్లను నివాసంగా ఏర్పాటు చేసుకొని ఉంటున్నాడు. సూర్యాపేట సివిల్ సప్లై డీటి నాగలక్ష్మి చొరవతో, ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శిగ సురేష్ గౌడ్, చివ్వెంల ఎస్.ఐ మహేష్ సహకారంతో శనివారం ఉదయం రోడ్డువెంట దీనస్థితిలో ఉన్న ఆ వ్యక్తికి జుట్టు కత్తిరించి, స్నానం చేయించి, కొత్త బట్టలు తొడిగించి అతన్ని చౌటుప్పల్ లోని అమ్మానాన్న అనాధ ఆశ్రమానికి పంపించారు. గత కొన్ని నెలలుగా మతిస్థిమితం లేని వ్యక్తి (వరిబీజంతో బాధపడుతున్న) ఎటు కదల్లేని పరిస్థితిలో ఉండి చెట్టు కింద నివసిస్తూ ఉన్నాడు. సూర్యాపేట నుండి కోదాడ వైపు వెళ్లే వాహనదారులు



అతని పరిస్థితి చూసి ఆహారం అందించేవారు. అతన్ని ఆశ్రమానికి తీసుకెళ్లడానికి సహకారం అందించిన చివ్వెంల పి.ఎస్ హెడ్ కానిస్టేబుల్ కె. సుధీర్, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, దురాజ్ పల్లి ఆటోయూనియన్ సభ్యులు అధ్యక్షుడు షేక్.నాగుల్ పాష, తన్నీరు వెంకట్, నల్లబోతుల బాలరాజు, షేక్.షబ్బీర్, షేక్ ఫిరోజ్, ఎస్ కె .నజీర్, వినోద్ లను పలువురు అభినందించారు.

## ఆదివారం నేరేడుచర్ల విద్యుత్ అంతరాయం...

**- మండల విద్యుత్ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.**

**- పట్టణంలోని విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు .**



నేరేడుచర్ల జనవరి, 18 నిజం చెపుతాం న్యూస్: నేరేడు చర్ల విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో 19-01-2025 ఆది వారం నాడు 33/11 కేవీ సబ్ స్టేషన్ దిర్శించర్ల పరిధిలో 11%ఖఎ% నేరేడుచర్ల టౌన్ – 2 ఫీడర్ క్రింద విద్యుత్ ట్రాన్సఫార్మర్ ఏర్పాటు పనులు జరుగుతున్నందున ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు రామాపురం, పాత నేరేడుచర్ల, కమలానగర్ , నేరేడుచర్ల మున్సిపాలిటీ రోడ్, రామాపురం రోడ్ లకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు అని మండల విద్యుత్ శాఖ అధికారి తెలిపారు

## మాజీ ముఖ్యమంత్రిఎన్టీ.ఆర్ .చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పిస్తున్న టీడీపీ నాయకులు

**- ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి.**



నేరేడుచర్ల జనవరి ,18 (నిజం చెపుతాం న్యూస్): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామరావు వర్ధంతిని శనివారం నేరేడుచర్ల పట్టణంలో ప్రధాన కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆసయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పేద ప్రజల అభ్యున్నత కోసం తెలుగు దేశం పార్టీ స్థాపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేరేడుచర్ల మండల ,పట్టణ నాయకులు పొనుగోటి జంగయ్య, ఇంజమూరి వెంకటయ్య, సుంకరి క్రాంతికుమార్, నిమ్మగడ్డసుబ్బారావు, పుల్లయ్య, పిచ్చియ్య, కిషోర్, వెంకటేశ్వర్లు, సైదులు మేస్త్రి నాగయ్య చందమల్లవెంకన్న, నర్సింహారావు నాగేశ్వరరావు సైదా తదితరులు పాల్గొన్నారు.

## జానపహాడ్ దర్గాఉర్సు ఏర్పాట్లు పర్యవేక్షించనున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పాలకవీడు జనవరి, 19 ( నిజం చెపుతాం న్యూస్):జనవరి 19 ఆదివారం బారి నీటిపారుదల పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ నియోజకవర్గం పాలకవీడు మండలం లోని పలు కార్యక్రమాలకు హాజరు అవుతున్నారు.ఉదయం09.30 నుండి 10.30 వరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని తో కలిసి జాన్ పహాడ్ దర్గాలో ఉర్సు ఏర్పాట్ల పర్యవేక్షణ అనంతరం 10.30 నుండి 11.30 వరకు జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం పనుల సమీక్ష హుజూర్ నగర్ నియోజకవర్గ లోని అన్ని ఎత్తిపోతల పథకాల పనుల సమీక్ష.11.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు చెరువు తండా లో కార్యక్రమానికి హాజరు కానున్నారు.కావున రేపు ఉదయం 9 గంలకు జాన పహాడ్ దర్గా దగ్గరకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రస్తుత మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ



అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు హాజరై ఈవిజయవంతంచేయాలనికాంగ్రెస్పార్టీపాలకవీడుమండలఅధ్యక్షులుఎన్.వి.సుబ్బారావు,మాజీ ఎంపీపీ భూఖ్యా గోపాల్ నాయక్, జిల్లా నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు తెలిపారు..

## ఘనంగా శ్రీ కుసుమహరనాథ 80వ ఆనందమేలోత్సవములు ప్రారంభం



ఇల్లందు జనవరి 18 (నిజం న్యూస్ )జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు శ్రీ కుసుమహరనాథ భక్తబృందంపట్టణంలోని స్థానిక 18 వ వార్డు సమీపంలో గల ఎల్లన్న గ్రౌండ్ ప్రాంగణం నందు ఏర్పాటు చేసినశ్రీ కుసుమహరనాథ ప్రచార సంస్థ ఇల్లందు వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 5 గంటల నుండి ప్రత్యేక సంకీర్తనలతో పూజా కార్యక్రమం ప్రారంభమైనది అనంతరం కుసుమహరనాథ సేవ సమితి అధ్యక్షుడు పుల్లూరుస్వరాజ్ గుప్త గారు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు సందర్భంగా వారు మాట్లాడుతూ కుసుమహరనాథ 80వ ఆనందమేలోత్సవములు చాలా ఘనంగా నిర్వహిస్తామని ఇక్కడే కాకుండా ప్రతి ఏటా వివిధ ప్రాంతాలలో పెద్ద ఎత్తున ఆనందమేలోత్సవములు జరుపుకుంటామని ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారని తెలిపారు ఈ పూజలు పాల్గొనే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు మూడు రోజులపాటు వివిధ పూజ కార్యక్రమాలు చాలా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామన్నారు ప్రతిరోజు ప్రత్యేక పూజలు ఉంటాయని మొదటిరోజు ప్రభాత సేవ ప్రభాత సంకీర్తన జ్యోతి ప్రజ్వలన ఉపన్యాసాలు సామూహిక సంకీర్తనలు రెండవ రోజు శ్రీ కుసుమారనాథ లీల కళ్యాణం సామూహిక రక్తదాన కార్యక్రమం నారాయణ సేవ చిన్నారులచే బాలానందం కార్యక్రమాలు చివరి మూడవ రోజు ఉదయం 5గంటల నుండి జై హరినాథ జయ కుసుమ కుమారి జయనామ సంకీర్తన కార్యక్రమం ప్రారంభించుకొని వస్త్రధానము రాత్రి 7 గంటలకు పట్టణ పురవీధులలో శ్రీ కుసుమహరనాధుల ఊరేగింపు అనంతరం దివ్య హారతితో ఈ కార్యక్రమం ముగింపు ఉంటుందన్నారుఈ కార్యక్రమంలో ప్రచార సంస్థ హైదరాబాద్ అధ్యక్షుడు తోట కరంచంద్ ఆర్ నరసింహ రావు ఆర్ వీరభద్రరావు పుల్లూరు హరినాథ్ పుల్లూరు సదానందం రామ్మోహన్ రావు సురేష్ నవీన్ రవి జొన్నల ఉపేందర్ నాథ్ ప్రచార సంస్థ కర్త పుల్లూరు జ్యోతి సుజాత నవ్య శ్రీ శ్రీజ ఉమా రాజశ్రీ మౌనిక హిమబిందు హరిణి రమ్య వీరితోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ పి.ఆర్. ఓ. గరిణె అరుణకుమారి...



నేరేడుచర్ల, జనవరి 18( నిజం చెపు తాం న్యూస్) :వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్గా నేరేడుచర్లకు చెందిన గరిణె అరుణ కుమారిని నియమిస్తూ శనివారం వాసని క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి నియామక ప్రతం అందజేశారు. అరుణకుమారి గతంలో వాసవి క్లబ్బులో అనేక పదవులలో కొనసాగి స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టింది. ఆమె నియామకం పట్ల స్థానిక వాసవి, వనితా క్లబ్బుల సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు జనవరి 18 (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను బుధవారం ఇల్లందు కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఇల్లందు ఆర్యవైశ్యులందరూ కలిసికట్టుగా ఉంటూ సమాజ సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు అంతేకాకుండా ఆర్యవైశు ్యలు విద్యా వ్యాపారం రంగంలో రాణించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్ ఆర్యవైశ్య మహాసభ మండల పట్టణ యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు అర్వపల్లి



రాధాకృష్ణ నరేంద్రుల అను కండె రమేష్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్ గోరంట్ల విజయ్ వాసవి క్లబ్ అధ్యక్షుడు రవి కిరణ్ మధుబాబు గందె సురేష్ చందా భద్రం సత్యందర్ నాగరాజు గౌరిశెట్టి నాగేష్ రామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి, చెక్కుల పంపిణీ



లోకేశ్వరం, జనవరి 18 (నిజం చెపుతాం ) లోకేశ్వర మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ లోకేశ్వరం మండలంలోని 29 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరం మండల అధికారులు, బిజెపి మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతికి రక్తదానం చేసిన ఇల్లందు తెలుగు తమ్ముళ్లు

ఇల్లందు జనవరి 18 (నిజం న్యూస్)తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారి 29వ వర్ధంతి సందర్భంగా తలసేమియా పిల్లల కోసం ఇల్లందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సుమారు 100 మందితో మెగా రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళులు అర్పించి కొబ్బరి కాయలు కోటి పూలదండాలు వేసి జోహార్ ఎన్టీఆర్ అని నినాదాలు చేస్తూ రక్తదానం కార్యక్రమని ప్రారంభించారుసందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు దాసరి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ అనేది ఒక చరిత్ర అని



తెలుగు ప్రజల ఆత్మ గౌరవని ప్రపంచానికి చాటి చెప్పిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని సంక్షేమ పథకాలకు అధ్యుడు ఎన్టీ రామారావుని ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో కాదు భారతదేశ మొత్తం ఆయన మొదలుపెట్టిన పథకాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని ఎన్టీఆర్ గారు చూపించిన మార్గంలోనే ముందుకు నడుస్తామని రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఎదిగి ఈ రాష్ట్రంలో కీలకంగా మారుతుందని సందర్భంగా వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శ్యామ్ తీవరి, కారు నర్సన్న అయ్యోరి నాగరాజు కొబ్బరి శివ పొదిలా శ్యామ్ దేవరకొండ నవీన్ గోగేలా రాజేష్ నిమ్మల మహేష్ సతీష్ ప్రణయ్ నిఖిల్ శ్రవణ్ రాము ముకేశ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి





భద్రాచలం జనవరి 18 (నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు,29వ వర్ధంతిని శనివారం కూనవరం రోడ్డు లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్ల వెంకటరావు,భద్రాచలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, కంభంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం , కోనేరు రాము , అడుసుమల్లి జగదీష్ రావు, చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కొర్లపాటి రాము, దేసప్పా,భద్రాచలం సొసైటీ అధ్యక్షులు అబ్బినేని శ్రీనివాసరావు, తాళ్లూరు చిట్టిబాబు, దాసయ్య,టి శ్రీనివాసరావు, రేపాక రాంబాబు, తాత సీత, గౌతమి అచ్యుతరావు, పోటు వెంకటేశ్వర్లు, కొడాలి వెంకటేశ్వర్లు, రాంబాబు, కొడాలి చంటి, కొండవీటి అశోక్ కుమార్, తుము శ్రీను,టిఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు,ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లంవెంకట్రావు, మాట్లాడుతూ నందమూరి తారకరామారావు చేసిన అనేక సంక్షేమ పథకాలు గిరిజన దళిత బిసి వర్గాలు మహిళలకు చేరువయ్యాయని అయినా ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని మండల వ్యవస్థ తీసుకొచ్చి సుధీర్ ప్రాంతాలు ప్రయాణించాల్సిన ప్రజల యొక్క కష్టాలు పోగొట్టి మండల వ్యవస్థ తీసుకొచ్చి వారికి అన్ని శాఖలు ఒక దగ్గరగా తీసుకొచ్చి ప్రజలకు సమస్య పరిష్కారానికి కృషి చేశారని వారు వారు ఆయన యొక్క సేవలను గుర్తు చేసుకున్నారు తెలుగుదేశం పార్టీ సభ్యుడు కూడా శ్రీనివాసన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏ ఆశయంతో అయితే పార్టీని ఎన్టీఆర్ స్థాపించారు ప్రజలకు కూడు గూడు గుడ్డ నినాదం తోటి సమీక్ష పథకాలను పేద ప్రజలందరికీ తీసుకొచ్చి మహిళలకు ఆస్తిలో సమాన కు హక్కు భద్రాచల ని అభివృద్ధి చేసిన కూడా తెలుగుదేశం పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని తెలియజేశారు.

# లొంగిపోండి .. కుటుంబాలతో ప్రశాంతంగా గడపండి

## -జిల్లా,ఎస్పీ రోహిత్ రాజు

చర్ల జనవరి 18 (నిజం న్యూస్)మావోయిస్టులు లొంగిపోయి కుటుంబాలతో కలిసి ప్రశాంతంగా గడపాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు.శనివారం చర్ల పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన మావోయిస్టులు,అజ్ఞాత మావోయిస్టుల కుటుంబ సభ్యులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరణ్యవాసం వీడండి. పునరావాసం పొందండి అంటూ తెలంగాణ ప్రభుత్వం మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఈ అవకాశాన్ని అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నాయకులు,సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.లొంగిపోయే వారు తమ కుటుంబ సభ్యుల ద్వారా కానీ స్నేహితులు, బంధువుల ద్వారా స్థానిక పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని కోరారు.మావోయిస్టులకు సహకరించి బంగారు భవిష్యత్తు, పాడు చేసుకోవద్దన్నారు.తెలంగాణ రాష్ట్రానికి చెందిన మావోయిస్టు పార్టీ నాయకులు ఆజాద్, దామోదర్, వెంకటేష్, సుధాకర్ లకు లొంగిపోవాలని కోరారు.అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టుల కుటుంబ సభ్యులకు నిత్య అవసర సరుకులు



పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డీ పరితోష్ పంకజ్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సీఆర్పీఎఫ్ అధికారి రాజ్ కుమార్,దుమ్ముగూడెం,చర్ల సిఐలు రాజు వర్మ, అశోక్ కుమార్, ఎస్సైలు నర్సిరెడ్డి,విజయప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**22 మంది మావోయిస్టు సభ్యుల**



**లొంగుబాటు...**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సమక్షంలో ఛత్తీస్గఢ్ రాష్ట్రం ఎర్రపల్లి తదితర గ్రామాలకు చెందిన 22 మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు.ఇందులో 19 మంది మిలీషియ సభ్యులు 3 ముగ్గురు దళ సభ్యులు ఉన్నట్లు పోలీసు అధికారులు పేర్కొన్నారు.లొంగిపోయిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు

# నా భూమి నా ఇష్టం అక్కడే పెడతా కావాలంటే కులం పెద్దలతో ఫిర్యాదు అయితావా నాయకులకు చెప్పుకో పో...

## - హలవ తండా కు ఎర్ర నాగుల రవి వార్నింగ్

తిరుమలాయపాలెం జనవరి 18 నిజం చెప్పుతాం న్యూస్ ,,ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం, మంగళ తండ సోలిపురం గ్రామపంచాయతీ, ఎర్ర నాగుల రవి , % కొట్యా నా భూమి నా పంట నా ఇష్టం ఇక్కడ్నే పెడతా.. కావాలంటే తండ గ్రామస్తులకు చెప్పుకుంటావా అధికారులకు చెప్పుకో పో.అంటూ గ్రామస్తులను వీధి రౌడీలా భయపెడుతున్న ఓ సాధారణ రైతు ఎర్ర నాగుల రవి తన భూమి హలవ తండా కు ఆనుకొని ఉండడంతో తండాలో ఉన్న గొడ్డు గోదా పక్కన నుండి పోయిన సహించేటోడు కాదు, ఇలా చేస్తున్నావ్ ఏంది అని ఎవరన్నా అడిగితే, వారిపై బూతులతో ఘర్షణకు దిగేవాడు, అంతా నా ఇష్టం నాకు నచ్చినట్టు నేను చేసుకుంటా ఎవరితో ఏం మాట్లాడుతాడు ఆ రైతుకే తెలియదు, కోళ్లు కుక్కలు, ఆవులు గేదెలు గొర్రెలు ఆ దారి గుండా పోతుంటే ఎవరు రావద్దు అంటూ వారిపై ఘర్షణకు దిగటం, ఒకనాడు ఆ గ్రామస్తులను ఏం చేయాలని ఆలోచిస్తూ ఒక ఉపాయం ఎంచుకున్నాడు అతను , గ్రామస్తులను బాగా పెట్టాలి అన్నది



కాదు, ఆలోచన, వారి పశువులపై పక్షులపై కన్నేసిన అతను, కలుపు మందు తో వడ్ల గింజల్లో కలిపి పశువులను పక్షులను బలి తీసుకున్నాడు, అందులో అనుకోకుండా ఆ గింజలని కోళు మాత్రమే తినటం వల్ల రోజుకో పదిహేను , ఇరవై చొప్పున, వారానికి రెండు వందల కోళ్లు పైగా చనిపోవడం మొదలయ్యాయి, ఎలా చనిపోతున్నాయని



తెలుసుకున్నగ్రామస్తులు, హలవత్ బిక్యా, బుడియా , బద్రు, మధు, కనిపెట్టిన పెద్దమనుషులు, అతనిని అడగగా ఏం చేసుకుంటావో చేసుకో పో,కోళ్లు మాత్రమే కాదు, నా భూమిలోకి ఎవరు వచ్చినా ఏమి వచ్చినా వదలను, అంటూ హెచ్చరించిన ఎర్ర నాగుల రవి, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది,

# స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ ప్రోగ్రాంలో పాల్గొన్న గుండాల ఎంపిటిసి పురుషోత్తపట్నం సర్పంచ్





భద్రాచలం జనవరి 18 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాష్ ప్రోగ్రాం కు స్థానిక ప్రజాప్రతినిధులైన గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి మరియు పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ప్రజా ప్రతినిధులు అధికారులు అందరూ కలిసి ముందుగా స్వచ్ఛ దివాస్ కార్యక్రమం గురించి ప్రతిజ్ఞ చేసి, అనంతరం సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ నుంచి గోళ్ళగట్ట రోడ్ లో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తను దగ్గరగా పోగు చేసి చెత్త ను కాల్చి వేయడం జరిగింది. ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్క వ్యక్తికి కూడా పరిశుభ్రత మరియు పరిసరాల మీద అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా దానిలో భాగంగా,వ్యక్తిగత పరిశుభ్రత- ఒకరి ఆరోగ్యానికే భద్రత,పరిసరాల పరిశుభ్రత-ప్రజలందరికీ భద్రత, చెత్త నుండి సంపద - చేద్దాం రండి ముందర!చీపురు పట్టు చెత్తను నెట్టుఅదే ప్రగతికి తొలి మెట్టు!పర్యావరణాన్ని పరిరక్షించండి- భావితరాలను సంరక్షించండి!మనలో మార్పు తెచ్చుకుందాం- మన గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా నడిపిద్దాం!అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి పూసం నాగేశ్వరరావు, సచివాలయం స్టాఫ్, హెల్త్ మరియు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ అండ్ టి చైర్మన్ వ్యాఖ్యలు ఉపశరించుకోకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తాం...

## - భూపాల్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు

భద్రాచలం జనవరి 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎల్ అండ్ టి కంపెనీ చైర్మన్ సుబ్రమణ్యం వారానికి 90 గంటలు పని చేయాలని,ఆదివారం కూడా పని చేయాలని,ఇంట్లో కూర్చొనిభార్యముఖాంచూస్తూకూర్చుంటారాఅనిచేసినవ్యాఖ్యలు కార్మికవర్గం మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని,కార్మికవర్గ శక్తి ని పీల్చి పిప్పి చేసే కుట్ర ఈ వ్యాఖ్యల్లో ఉన్నదని,ఈ వ్యాఖ్యలు తక్షణమే ఉపసంహరించుకోవాలని లేని యెడలరాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ హెచ్చరించారు.భద్రాచలం లో చంద్రరావు భవన్ లో వైద్య ఆరోగ్య శాఖ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల,కార్మికుల జిల్లా విస్తృత సమావేశం రాష్ట్ర నాయకులు సాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భూపాల్ మాట్లాడుతూ కార్పొరేట్లు,పెద్ద పెద్ద పెట్టుబడిదారులు తమ లాభాల రేటు ని పెంచుకోవడానికి కార్మికులు,ఉద్యోగుల మూల్గులు పీల్చి పిప్పి చేయడానికి పని గంటలను పెంచాలని,తరచు ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు.గతం లో ఇన్ఫోసిస్ కంపెనీ చైర్మన్ నారాయణ మూర్తి కూడా వారానికి 70 గంటల పని ఉండాలని అన్నారన్నారు.కార్మికులను మనుష్యులుగా చూడటానికి కానీ,వారికంటూ ఒక కుటుంబం ఉంటుందని కానీ సోయ లేకుండా మాట్లాడుతున్నారన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను ఇటువంటి వారి కోసమే పట్టుకొచ్చినదని అన్నారు.ఎనిమిది గంటల పని దినం కోసం వీరోచితమైన పోరాటం జరిగి,ఆ పోరాటం లో పన్నెండు మంది కార్మికుల అమరత్వం తో ఎనిమిది గంటల పని దినం వచ్చినదని గుర్తు చేశారు.రాబోయే కాలం లో ఎనిమిది గంటల పని దినాన్ని కాపాడుకోవడం కోసం పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపు ఇచ్చారు.వైద్య ఆరోగ్య శాఖ లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను వెట్టు చాకిరీ చేయిస్తున్నారని,వేతనాలు నెల నెలా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురు చేస్తున్నారని అన్నారు.కడుపు కాలిన కార్మికులు పోరాటాలు చేస్తే,సమ్మె లోకి వెళ్తే బెదిరింపులకు పాల్పడుతున్నాడని అన్నారు.బెదిరింపులకు పాల్పడే అధికారులు ఒక్క నెల వేతనం ఆగితే ఆగుతారా అని ప్రశ్నించారు.కార్మికుల వేతనం నుండి పిఎఫ్ వాటా కట్ అవుతున్నది కానీ వారి అక్కౌంట్స్లోకి యజమాని వాటా జమ కావడం లేదని కొన్ని చోట్ల కార్మికుల నుండే యజమాని వాటా కూడా జమ చేస్తున్నారన్నారు.వైద్య ఆరోగ్య శాఖ లో ఔట్ సోర్సింగ్ రద్దు చేయాలని,కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.జె.రమేష్ మాట్లాడుతూ జిల్లా లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల బతుకులు అత్యంత దయనీయంగా ఉన్నాయని,కాంట్రాక్టర్లు,సుపరింటెండెంట్లు పెండింగ్ వేతనాలు అడిగితే బెదిరింపులకు పాల్పడుతూ,ఉద్యోగాలు వదిలి పొమ్మని చెబుతున్నారని అన్నారు.గత 20 సంవత్సరాల నుండి పని చేస్తున్న కార్మికులను తొలగించే అధికారం




ఎవరికీఉన్నదనిప్రశ్నించారు.కార్మికులకు నెల నెలా వేతనాలు ఇవ్వడం చేతకాని ప్రభుత్వం మాటలు మాత్రం బాగా చెబుతున్నాడని అన్నారు.శాశ్వత స్వభావంతో కూడుకున్న పనిలో పర్మినెంట్ వర్కర్లను నియమించాలని,లేదా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనిడిమాండ్చేశారు.సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలం లో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సిఐటియు భద్రాచలం పట్టణ నాయకులు వై.వెంకటరామారావు,బండారు శరత్ బాబు,నకిరికంటి నాగరాజు,లక్ష్మణ్,యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్నాయకులుసురేందర్,గంగా,సంతోష్,రవి,రమ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ జనవరి 18 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండల పర్యటనలో భాగంగా గుండాల తాసిల్దార్ కార్యాలయంలో గుండాల మండలం కి చెందిన 10 మంది %జవీ=ఖీ% లబ్ధిదారులకు 3,75,000 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మీ కుటుంబంలో అనారోగ్య పాలై మెరుగైన వైద్యం చేపించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తుందని ఈ డబ్బులు జాగ్రత్తగా మీ కుటుంబ అవసరాలకు వాడుకోవాలని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యమచారి ఎక్స్ ఎంపీపీ పద్మా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కు ఘన నివాళులు.. టిడిపి సీనియర్ నాయకులు... కొత్తపల్లి




చర్ల జనవరి 18 (నిజం న్యూస్ ) తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి ఆ పార్టీ సీనియర్ నాయకులు. రైట్ క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ టిడిపి దిమ్మ వద్ద శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కొరకు ఎన్టీ రామారావు ఎనలేని కృషి చేశారని. ఆయన ప్రవేశపెట్టిన పథకాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు తెలుగింటి ఆడబిడ్డలకు ఆస్తి హక్కు కల్పించిన ఘనత ఆయనదేనన్నారు. ఆయన ఆశ య సాధన కోసం ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చా. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎడారి సత్యనారాయణ. మండల నాయకులు ఎడ్ల సత్తిబాబు రేగళ్ళ సుధాకర్. గాదె సుధాకర్. రంగు నర్సింహా మూర్తి. గాదె సుదాకర్. బేతప్రసాద్. సంధీప్. ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# విక్రాంత్ కుమార్ సింగ్ ఏ ఎస్పీ

**- కి మొక్కను బహుకరించిన హరిత మిత్ర లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు.**




భద్రాచలం జనవరి 18 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఏఎస్పీ కార్యాలయం లో విక్రంత్ కుమార్ సింగ్ ఏ ఎస్పీ నీ కలసి ఫ్యాషన్ ఫ్రూట్ మొక్కను( అవుట్ డోర్ ప్లాంట్) అందజేయడం జరిగినది. గతం లో ఏఎస్పీ కార్యాలయం లో చేపట్టిన పూలతోటలు మరియు పండ్ల తోటల పెంపకం వాటి పోషణ మొదలగు విషయాల గురించి వివరంగా చర్చి%శీ%డం జరిగినది. మరియు గ్రీన్ భద్రాద్రి కార్యక్రమాలు పచ్చదనానికి గత 12 సం.లు గా భద్రాద్రి లో గ్రీనభద్రాద్రి కృషిని అభినందించారు. ఏఎస్పీ స్వయంగా మొక్కల ప్రేమికులు ఇండోర్ మొక్కలు గురించి ఆసక్తి కనబరిచారు. మీరు గతంలో ఎస్పీ కార్యాలయం లో చేపట్టిన తోటలకు సహకారం అందించి నట్లుగానే అదే స్ఫూర్తి ని కొనసాగించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకం వాటి పోషణ,నిర్వహించ వలసిన యాజమాన్య పద్ధతులు గురించి వారికి విపులంగా వివరించడం జరిగినది. నా తరపున మీకు కావలసిన సలహాలు సూచనలువి ఎల్లపుడు అందిస్తానని తెలియ జేయడం జరిగినది.

# 69 మంది మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ నియామకాలు




భద్రాచలం జనవరి 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని మారుతీ నర్సింగ్ కళాశాలలో జిఎన్ఎం నర్సింగ్ కోర్స్ పూర్తి చేసిన 69 మంది విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్ ద్వారా 'ఒమెగా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ – హైదరాబాద్' లో 32 మందికి, కిమ్స్ హాస్పిటల్ సికింద్రాబాద్ నందు 17 మంది, 'భాస్కర మెడికల్ కాలేజ్ హాస్పిటల్ హైదరాబాద్'లో 20 మందిని ఎంపికై నేడు ఉద్యోగ నియామకాలు చేపట్టినారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా.ఎస్.ఎల్. కాంతారావు, చైర్మన్ డా.బి. సుబ్బరాజు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించినారు. నర్సింగ్ వృత్తి పవిత్రమైందని, విధి నిర్వహణ బాధ్యతతో చేపట్టాలని, స్పెషాలిటీ విభాగాల్లో నైపుణ్యత పెంచుకోవాలని విద్యార్థులకు సూచించినారు.అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ మేము మారుమూల గ్రామాలలో చదివి అతి పేద కుటుంబాల నుండి వచ్చామని, నేడు కార్పోరేట్ హాస్పిటల్స్లో ఉద్యోగ అవకాశం కల్పించిన కళాశాల యాజమాన్యం వారికి మరియు ఓమెగా హాస్పిటల్, కిమ్స్ హాస్పిటల్, భాస్కర మెడికల్ కళాశాల %ఁ% హాస్పిటల్ వారి మేనేజ్మెంట్కు ధన్యవాదాలు తెలిపినారు.

# చారి ఉపేంద్ర మృతి మహిళా లోకానికి తీరని లోటు

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి భరత్ చంద్ర**




తిరుమలాయపాలెం జనవరి 18 నిజం చెబుతాం న్యూస్:ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన చారి ఉపేంద్ర (25) అనే మహిళ ఇటీవల కాలంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాజీ గ్రామ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర ఉపేంద్ర స్వగృహం హస్నాబాద్ గ్రామంలో శనివారం ఆమె చిత్ర ఈ పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారి ఉపేంద్ర మృతి మహిళా లోకానికి తీరని లోటు అని... చిన్న వయసులో విద్యుత్ షాక్ తగిలి ప్రమాదవ శాత్తు మృతి చెందటం ఎంతో బాధాకరం అని అన్నారు సమసమాజం నిర్మాణంలో భాగంగా ప్రేమ వివాహం చేసుకొని అన్యోన్య దంపత్యంలో ఓ బాబు కి జన్మనిచ్చి ఆదర్శంగా నిల బడ్డారని.. ఇంతలోనే ప్రమాదం జరగటం జీర్ణించు కోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మరియు విద్యుత్ వైర్లు, దండెం తీగలు, రేకుల ఇండ్లలో ఎలుకలు వైర్లు కొరికి ప్రమాదాలు జరుగుతున్నాయి.. వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని మహిళలకు తెలియచేశారు కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండ లాలయ్య.మాగి సంజీవ.. బొబ్బిలి వెంకన్న. ముసిగుంపుల ఎల్లయ్య.. సంకర బోయిన రవి.. పోలేపంగు రాములు తదితరులు పాల్గొన్నారు,

# ఎన్టీఆర్ జ్ఞాపకార్థం 29వ వర్ధంతి సందర్భంగా పుష్పాంజలి ఘటించారు



జూబ్లీహిల్స్ జనవరి 18(నిజం చెపుతాం న్యూస్) జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్.టి. రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హైదరాబాద్లోని ఫిల్మ్ నగర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కుమారుడు నందమూరి మోహన్ కృష్ణ, మనవరాలు నందమూరి మోహన్ రూప్, మరియు పరుచూరి గోపాల్ కృష్ణ, నిర్మాత మండలి సభ్యుడు ప్రసన్న, జూబ్లీ హిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, యూసుఫ్గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వారసత్వాన్ని స్మరించుకునేందుకు నిర్వహించిన అన్నదానం (అన్నదానం) కార్యక్రమం కూడా జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు వారు దిగ్గజ నాయకుడికి నివాళులు అర్పించారు ఈ నివాళి ఎన్టీఆర్ శాశ్వత వారసత్వానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆయన చేసిన కృషికి నివాళి అర్పించారు ఆయన జ్ఞాపకాలు నేటికీ ప్రజలను ప్రేరేపిస్తూ ప్రభావితం చేస్తూనే ఉన్నాయి.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ను ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



జూబ్లీహిల్స్ జనవరి 18(నిజం చెపుతాం న్యూస్)జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ మాగంటి గోపీనాథ్ హైదరాబాద్లోని షేక్పేట్ డివిజన్లోని టోలిచౌకిలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ రిటైల్ ఇండియన్ హెడ్ సిరాజ్ జోనల్ హెడ్ షరీజ్ స్టోర్ హెడ్ రమీజ్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు నగరానికి ప్రపంచ స్థాయి ఆభరణాలను తీసుకువచ్చినందుకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ను ఎమ్మెల్యే ప్రశంసించారు ఎమ్మెల్యే మద్దతు ఇచ్చినందుకు సిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు కస్టమర్లకు అద్భుతమైన సేవలను అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కొత్త షోరూమ్తో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ హైదరాబాద్లో తన ఉనికిని బలోపేతం చేసుకుంటూ, కస్టమర్లకు విస్తృత శ్రేణి బంగారు మరియు వజ్రాల ఆభరణాలను అందిస్తోంది

# రహమత్ నగర్ డివిజన్లో ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం సర్వేను సిఎన్ రెడ్డి పరిశీలించారు



జూబ్లీహిల్స్ జనవరి 18(నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కార్పొరేటర్ సిఎన్ రెడ్డి పరిశీలించారు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ డివిజన్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కార్పొరేటర్ సిఎన్ రెడ్డి పరిశీలించారు ఇందిరమ్మ గృహ పథకానికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం ఈ సర్వే లక్ష్యం పథకం విజయవంతంగా అమలు కావడానికి డివిజన్లోని అన్ని బస్తీలలో సమగ్ర సర్వే అవసరాన్ని కార్పొరేటర్ రెడ్డి చెప్పారు సర్వేను త్వరగా సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను కోరారు రాష్ట్రంలో అర్హత కలిగిన లబ్ధిదారులకు సరసమైన గృహాలను అందించడం ఇందిరమ్మ గృహ పథకం లక్ష్యం. ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందే వారిని గుర్తించడంలో ఈ సర్వే కీలకమైన దశ.

# ఎన్ టి అర్ సేవలు మరువ లేనివి - ఉదయ్ కిరణ్



శేరిలింగంపల్లి, జనవరీ 18( నిజం చెపుతాం ) : – తెలుగు ప్రజలకు ఎన్ టి అర్ చేసిన సేవలు మరువ లేనివని యలమంచి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్లోని జేపీ నగర్, మయూరి నగర్లలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్, టీడీపీ 108 డివిజన్ అధ్యక్షుడు.రావిపాటి వెంకటేశ్వర్లు, వినోద్, నాని, ప్రసాద్, మహేశ్వర్ రెడ్డి, బాల మురళి, నవీన్, నాని, రాధాకృష్ణ, ఎంఆర్కే చౌదరి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అప్పాజీ స్వామి నీ మర్యాద పూర్వకంగా కలిసినా రిపోర్టర్ శ్రీకాంత్ యాదవ్




శేరిలింగంపల్లి, జనవరి 18,(నిజం చెపుతాం):– కర్ణాటక రాష్ట్రంలో సుపరిచితుడైన అప్పాజీ స్వామి నీ మర్యాదపూర్వకంగా కలిసిన నిజం చెపుతాం రిపోర్టర్ శ్రీకాంత్ యాదవ్, అప్పాజీ స్వామి ప్రత్యేకత మనిషి నీ చూడగానే అయన ఫోన్ నెంబర్ ప్రాబ్లమ్స్ ఇలా అన్ని చెపుతారు అని అక్కడ ఉన్న ప్రజల నమ్మకం అని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ తన గురించి తెలుసుకొని ఆయన కలవడం జరిగిందని తెలిపారు అప్పాజీ స్వామి నీ కలవడం ఎంతో సంతోషముగా ఉంది అని చెప్పుకొచ్చారు.

# కృష్ణ రావుకు శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి, జనవరీ 18 ( నిజం చెపుతాం ) : – కూకట్ పల్లి ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణ రావు ను శనివారం రోజు మేడ్ ప్లస్ శ్రీనివాస్ సయ్యద్ ముజిబ్ తో కలిసి మియాపూర్ డివిజన్ కు చెందిన బి ఆర్ ఎస్ నాయకులు గోపరాజు శ్రీనివాస్ రావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# మాడ్గులలో ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి జన్మదిన వేడుకలు

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..

మాడ్గుల జనవరి 18(నిజం చెపుతాం):కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను మాడ్గుల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులు,ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పలువురు నాయకులు,కార్యకర్తలు రక్తదానం చేశారు.అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన కేకును కట్ కట్ చేయగా పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు వై వెంకటేశ్వర్ గౌడ్,మాడ్గుల విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్,నాయకులు కొండల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రేవంత్ మిత్ర మండలి అధ్యక్షుడు జింకల భాస్కర్,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ కట్ల యాదయ్య గౌడ్,అసిరెడ్డిపల్లికి చెందిన కొండల్ రెడ్డి,బొడ్డు యాదయ్య,కల్వకుర్తి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దళపతి గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు చంద్రశేఖర్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు,నాయకులు సాయి కుమార్ రెడ్డి,మన్న విష్ణు,గోపాల్ రెడ్డి,రామ్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి,ఇర్విన్ మాజీ సర్పంచి గాదేమోని యాదవ్ గౌడ్,గొర్రె రవీందర్ రెడ్డి,బోదాస్ వెంకటేష్,మీసేవ శివ, ఆర్ఎంపీ డాక్టర్ పెంట మల్ల శ్రీశైలం,సూదిని వేణుగోపాల్ రెడ్డి,బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, బొజ్జ జగ్పాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ జెల్ల రమేష్ గౌడ్,అందుగుల మాజీ సర్పంచ్ జయలక్ష్మి రాజు,మాజీ సర్పంచులు,కలకొండ మాసయ్య, ఎల్ఐసి సూదిని శేఖర్ రెడ్డి,సామల నిరంజన్ గౌడ్, ఎంపిటిసి దేవయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుడిమల్కాపూర్ మార్కెట్ అభివృద్ధి కోసం తన వంతు కృషి: ముంగి రఘుపాల్...



గండిపేట్, జనవరి18( నిజం చెపుతాం): గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి సభ్యులు ముంగి రఘుపాల్ రెడ్డి తెలిపారు. ఈ విషయమై ఆయన తన కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 30 ఏండ్లుగా కాంగ్రెస్ కార్యకర్తగా పని చేస్తున్న తనకు పార్టీలో తాను చేస్తున్న సేవలను గుర్తించి కార్వాన్ నియోజకవర్గం నుండి మార్కెట్ కమిటీలో అవకాశం కల్పించినందుకు పార్టీ అగ్రనాయకులకు క్రుతజ్ఞతలు తెలిపారు. మార్కెట్లో రైతులకు అండగా ఉంటానని, రైతు సమస్యల పరిష్కరిస్తానన్నారు. మార్కెట్లో రైతుతో పాటు దుకాణందారులు, విక్రేతలు, వినియోగదారుల సమస్యలు గుర్తించి పరిష్కరిస్తానని అన్నారు. ఈ సమావేశంలో కార్వాన్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు కూరాకుల క్రిష్ణ, రాష్ట్ర నాయకుడు వినోద్ సింగ్, కాంగ్రెస్ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హమీద్, జియాగుడా డివిజన్ అధ్యక్షుడు కిషన్ గజ్రే, కార్వాన్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు షేక్ షకీలా తదితరులు పాల్గొన్నారు

# నాగిళ్ళ ఆంజనేయ స్వామి దేవాలయంలో చోరీ

మాడ్గుల జనవరి 18 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని నాగిళ్ళ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో గత మూడు రోజుల క్రితం చోరీ జరిగినట్టు గ్రామస్తులు తెలిపారు.వారు తెలిపిన వివరాల మేరకు ఆంజనేయస్వామి గుడిలోని సీసీ కెమెరా,గల్లపెట్టలోని 500 రూపాయలు దొంగిలించినట్టు గ్రామస్తులు చెప్పారు.ఈ విషయంపై మాడ్గుల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్టు వారు వివరించారు. పోలీసులు పత్రిక ముఖంగా తెలుపకపోవడంతో గ్రామస్తులు అయోమయానికి గురవుతున్నారు.

## ఆకుల లక్ష్మణ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఓంకార్ నగర్ అసోసియేషన్ సభ్యులు...



శేరిలింగంపల్లి, జనవరీ 18 ( నిజం చెపుతాం ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం,మియాపూర్ డివిజన్, ఓంకార్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ బిజెపి.నూతన అధ్యక్షుడిగా ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఎన్నికైన సందర్భంగా ఓంకార్ నగర్ అసోసియేషన్ సభ్యులు పత్తి భాష శివ, జి.సురేష్ కుమార్, కే. సమ్మయ్య ,కే. దశరథ్, ఎం. యశ్వంత్ ,జి. సంతోష్, కుమార్ ,ఎస్. మల్లయ్య ,డి. సురేష్ ,కే. భాస్కర్ ,పి. రవి, జి. కిషన్ లు ఆకుల లక్ష్మణ్ ను శాలువాలతో సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఓంకార్ నగర్ బస్తి అభివృద్ధికి సహకరించాలని, ముందు ముందు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఊరుకొండ పేట గ్రామంలో కలెక్టర్ రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల అకస్మాత్తుగా తనిఖీ

ఊర్కొండ న్యూస్ 18( నిజం చెపుతాం) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాడవత్ సంతోష్ ఊరుకొండ పేటలో ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా రేషన్ కార్డులపై అకస్మాత్తుగా తనిఖీ. ఊరుకొండ పేటలో అకస్మాత్తుగా ఇంద్రమ్మ ఇండ్ల దరఖాస్తు పరిశీలన దరఖాసుదారుడు తో కలెక్టర్ బాడవత్ సంతోష్ .ఎంపీడీవో కృష్ణయ్య. ఎమ్మార్వో రామకోటి. గ్రామపంచాయతీ సెక్రటరీ ఇబ్రహీం ముందట దరఖాసుదారునికి జిల్లా కలెక్టర్ పలు ప్రశ్నలు అడగగా. జిల్లా కలెక్టర్ బాడవత్ సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నిజమైన నిరుపేదలకు సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా రేషన్ కార్డులు.ఎమ్మార్వో. ఎంపీడీవో. ఏవో సంబంధిత మండల అధికారులను మరొకసారి సర్వే చేసి ప్రభుత్వ పథకాలు ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలలో ఎలాంటి అక్రమాలు జరిగిన వెంబడే మా దృష్టి తీసుకురావాలని తెలిపారు ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను సూచన ఇవ్వడం జరిగింది అనంతరం హరితహారం నర్సరీ లో సందర్శించి మొక్కలను పరిశీలించడం జరిగింది ఇంకా కొత్త కొత్త రకాల మొక్కలు నాటాలని ఎంపీడీవోకు తెలిపారు 2000 మొక్కలు ఉన్నాయి కాబట్టి ఇంకా 1000 మొక్కలు వరకు పెంచాలని ఎంపీడీవో పంచాయతీ సెక్రెటరీచెప్పడం జరిగింది. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సందర్శించి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. దేవాలయం సిబ్బంది పాలకమండలి సిబ్బంది అందరూ కలిసి శాల్వాతో సన్మానం చేసి 25 నాడు జరిగే జాతరకు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో %=ణూ% శ్రీనివాస్. మండల ప్రత్యేక అధికారి సంతోష్ రావు . ఊరుకొండ మండల అధికారులు. సిబ్బంది. ఊరుకొండ పేట యువకులు. దేవాలయం పాలకమండలి సభ్యులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వహీద్. మనోహర్ రెడ్డి.మన్సూర్ . గ్రామ ప్రజలు. పాల్గొనడం జరిగింది



## ఉప్పల్ జిహెచ్ఎంసి కార్మికుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్య



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 18 ( నిజం చెబుతాం)శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు మడిపెల్లి మహేశ్వరి, భర్త ఆలస్యం. రమేష్, వయస్సు: 36 సంవత్సరాలు, కులం: ఎస్సీ–మాదిగ, కులం: కూలీ, నివాసము . దక్షిణ స్వరూప్ నగర్, కన్యకా పరమేశ్వరి దేవాలయం దగ్గర, ఉప్పల్, ఉప్పల్ పోలీసుల వివరాల ప్రకారం కేసుకు సంబంధించిన వాస్తవాలు ఏమిటంటే, ఫిర్యాదుదారుని భర్త/మడిపెల్లి రమేష్ మరణించిన వ్యక్తి, %ూ/శీ%. ఆలస్యం. సిద్ది రాములు, వయస్సు: 40 సంవత్సరాలు, జిహెచ్ఎంసి , ఉప్పల్లో పారిశుద్ధ్య కార్మికుడు 5 సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు, అతను కింగ్ కోటి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి చిమ్మట మందు తీసుకున్నాడు. 16.01.2025న సుమారు 10.30 గంటల సమయంలో ఆమె భర్త ఇంటి నుండి కింగ్ కోటి ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్ళాడు, తరువాత సుమారు మధ్యాహ్నం 3:00 గంటలకు అతను ఇంటికి తిరిగి వచ్చాడు ఆమె భర్త ఇంటికి సంబంధించిన పుస్తకంలో ఉంచబడ్డాడు అతను ఎవరికీ తెలియజేయకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడు . అలా 17.01.2025న సుమారు 11.00 గంటల సమయంలో ఫిర్యాదుదారునికి తన భర్త సౌత్ స్వరూప్ నగర్లోని నాలా పక్కన పడుకున్నాడని ఇరుగుపొరుగు వారి నుండి సమాచారం అందింది, వెంటనే ఆమె అక్కడికి చేరుకుని తన భర్త చని పోయాడని , అతని పక్కన పురుగుల మందు బాటిల్ ఉందని గుర్తించింది. అయితే ఆమె భర్త గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దానిని దృష్టిలో ఉంచుకుని నిస్పృహకు లోనవండి. పురుగుల మందు తాగి చనిపోయి ఉండవచ్చు. తన భర్త మృతిపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని ఫిర్యాదుదారు తెలిపారు. కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరారు.

## అరుంధతి నగర్ లో ఇల్లు కూలగొట్టి మార్కింగ్ పెట్టారన్న జవహర్ నగర్ బాలాజీ నగర్ వాసులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 (నిజం చెబుతాం)అరుంధతి నగర్ కాలనీలో ఇళ్లకు కూలగొట్టి, మార్కింగ్ పెట్టారని బాధితులు శనివారం ఉదయం షామీర్ పేట్ నివాసానికి వచ్చి చెప్పిన వెంటనే కాలనీకి వెళ్ళి పరిశీలించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ దేశంలో వివిధ ప్రాంతాల నుంచి పొట్ట చేత పట్టుకుని, కన్నవారిని వదిలిపెట్టి బతుకు తెరువు కోసం వచ్చి నివసించే ప్రాంతం జవహర్ నగర్, బాలాజీ నగర్.నిత్యం కూలిచేసి బతుకుతూ 5వేలకో, పదివేలు జమచేసుకుని జీవో నెంబర్ 58, 59 కింద భూములు కొనుక్కొని ఇల్లు కట్టుకున్నారు. హుడా అధికారులు వచ్చి మా బౌండరీలో వచ్చాయని బెదిరిస్తున్నారు. రెవెన్యూ అధికారులకు హద్దే లేకుండా పోయింది. ఈ ప్రాంతం కీసర, కాప్రా మండలాల కిందకు వస్తుంది. పాత ఇల్లు కూల్చి కొత్తది కట్టుకుందామన్న, ఖాళీ జాగాలో ఇల్లు కట్టుకోవాలన్న



50 వేల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఇక్కడున్న బ్రోకర్లకు ఇస్తే తప్ప కట్టుకొనివ్వడం లేదు, ఒకవేళ ఆ డబ్బులు ఇవ్వకపోతే వారి ఇల్లు కూలగొట్టే పద్ధతి ఉంది. హుడా వాళ్ళు వచ్చి ఈ ప్రాంతం మాదే అని మార్కింగ్ చేసి వెళ్తున్నారు, రెవెన్యూ వారు సోమవారం వచ్చి ఒక 100 ఇళ్లయిన కూలగొడతమని బెదిరిస్తున్నారంట. వాళ్ళు మూరు?లు, దుర్మార్గులు, పేదల రక్తం తాగుతున్నారు. ప్రభుత్వం ఏం చేస్తుంది, ఎందుకు ఉంది.కలెక్టర్ తో వంద సార్లు మాట్లాడాను. ఈ బాలాజీ నగర్ నేను పుట్టక ముందు నుంచి ఉంది. ఇక్కడికి వచ్చి ప్రజల సమస్యలు పరిష్కరించమని చెప్పడం జరిగింది. అయినవారు నిమ్మకు నీరెత్తనట్టుగా, ప్రజలు బతుకులు మనకు పట్టనట్టుగా ఉన్నారు.ఈ విషయం గురించి రెవెన్యూ మంత్రి తో కూడా చర్చించే ప్రయత్నం చేస్తా. ప్రభుత్వం పిచ్చి పని చేస్తే, పేదల జోలికి వచ్చి ఇల్లు కూలగొడితే బి కేర్ఫుల్ అని హెచ్చరిస్తున్నాను. సోమవారం వచ్చి ఇల్లు కూలగొడతా అంటే మీ సంగతేందో చెప్పటానికి నేను ఇక్కడే ఉంటా.

## రామంతాపూర్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 (నిజం చెబుతాం)ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను రాజకీయాలకు తావు లేకుండా అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు అభివృద్ధి పనులు చేపడుతున్నమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు తో కలిసి రామంతపూర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ లో రూపాయలు 40 లక్షల నిధులతో చేపడుతున్న వరద నీటి కాలువ పనులను, ప్రగతి నగర్ లో నిరూపయోగంగా వున్నా స్థలన్నీ పార్క్ గా అభివృద్ధి చేసి ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. రామంతపూర్ డివిజన్లో 80 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేశామని త్వరలోనే పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో.... డివిజన్ బీజెపి అధ్యక్షులు బండారు వెంకట్ రావు, పసుల ప్రభాకర్ రెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శులు సంకురి కుమార్ స్వామి, నారాయణ దాసు, పడిగం నగేష్, ప్రగతినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎ . కృష్ణమూర్తి, ముఖ్య సలహాదారులు బి. వెంకట్ రెడ్డి, కోశాధికారి మురళీధర్, సంయుక్త కార్యదర్శి ప్రవీణ్, సభ్యులు వెంకటేశ్వరరావు, రాజగోపాల్, శ్రీకాంత్, ప్రభాకర్ యాదవ్, పరమేశ్వర్, వెంకట్ రెడ్డి, సత్యం, సాగర్, గంగాధర్, రమేష్



రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, చిన్నబాబు, ఇంద్రసేనారెడ్డి, శాంతి నగర్ వాసులు రం నరసయ్య, వీణ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 (నిజం చెబుతాం) మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కాలనీ సర్వే నెంబర్ 43,44,45 లోని ఎన్ ఎఫ్ సి కంపెనీ ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న టి ఎస్ ఐ సి కీ చెందిన ఖాళీ స్థలంలో స్థానికులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ పార్క్ అభివృద్ధి చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం అక్కడికి వస్తానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాయకులు భాస్కర్, లక్ష్మి నారాయణ, బాబు, దుర్గయ్య వాసు , అంజి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలోరాస్తారోకో

### - బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలోరాస్తారోక

ఊర్కొండ న్యూస్ 18 నిజం చెపుతం రోజు ఊరుకొండ మండల కేంద్రంలో రైతుల సమస్యలపై బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు జనార్ధన్ రెడ్డి రావడం జరిగిందిఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష చూపడం కరెక్ట్ కాదు రైతు పండించినటువంటి పంటకి గిట్టుబాటు ధరతో పాటు సన్నవడ్లకు ఇస్తానన్న 500 రూపాయల బోనస్ మరియు పెండింగ్ లో ఉన్న పాల బిల్లుల బకాయిలు తక్షణమే విడుదల చేయాలని అదేవిధంగా నిరుద్యోగ భృతి మరియు రైతు భరోసా మరియు వృద్ధాప్య పింఛన్లు వెంటనే నాలుగువేల రూపాయలు అర్హులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేయడం జరిగింది లేనిపక్షంలో ఊరుకొండ మండల బిజెపి



శాఖ తరపున తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఊరుకొండ మండల అధ్యక్షులు కే రాజేందర్ గౌడ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ముచ్చర్ల లక్ష్మారెడ్డి పరుశురాం శివ సందీప్ కుమార్ బుచ్చన్న సుందరయ్య వెంకటేష్ సీనయ్య మల్లేష్ రవీందర్ కరుణాకర్ రెడ్డి మల్లేష్ పుర్నదీప్ రెడ్డి వేణు మరియు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కూచిపూడి నృత్య ప్రదర్శన




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 (నిజం చెబుతాం) ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నాట్య స్కూల్ అఫ్ కూచిపూడి లహరి బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశా పంచరత్న , మూషిక వాహన, బృందావన సారంగీ తిల్లాన , నీలమేఘ శరీర, ఒకపరికొకపరి, భో శంభో, రుక్మిణి ప్రవేశ దరువు, నారాయణతే నమో నమో, మణినూపుర ధరి, , అమృతమోహిని, కులుకాగా నడవరో, స్థియానోయమ్మా, మహాకాళి కీర్తన, మంగళం అంశాలను లహరి ప్రియా, ఇషిక, పూర్వీక, శ్రావణి, మహాలక్ష్మి, రోహిత, సంవిధా, వర్షిణి మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

## సిద్ధాంత బలం కలిగిన కార్యకర్తలకు గుర్తింపు, సామాజిక న్యాయం బిజెపి పార్టీతోనే సాధ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 18 (నిజం చెబుతాం)మేడ్చల్ మున్సిపాలిటీ ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులుగా నియమితులైన జెల్లి శైలజ హరినాథ్ మేడ్చల్ లో కొమ్మిడి మహిపాల్ రెడ్డి ని ఔషాపూర్ లో మాజీ సర్పంచ్ కావేరి మచ్చెందర్ రెడ్డి దంపతులతో సన్మానించిన ఆయన మాట్లాడుతూబలహీన వర్గాల ప్రతినిధిగా మేడ్చల్ మండల జడ్పిటిసిగా తనదైన శైలిలో బలైమైన మహిళా మణిగా పనిచేసిన శైలజ మేడ్చల్ మున్సిపాలిటీ లో అదేవిధంగా పనితీరు కనబరుస్తారని ఆశిస్తున్నాను.అదేసమయంలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు బిజెపి పార్టీలో ఎల్లపుడూ గుర్తింపు ఉంటుందని మహిపాల్ రెడ్డి అధ్యక్ష నియమకంతో నిరూపితం అయ్యింది అని మహిపాల్ నేతృత్వంలో పార్టీ ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు,

## సమగ్ర కుటుంబ సర్వేలో రేషన్ కార్డు దరఖాస్తులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండార కార్పొరేటర్ పన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 (నిజం చెబుతాం)సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రేషన్ కార్డ్ లబ్ధిదారుల సర్వేను, క్షేత్రస్థాయిలో జరుగుతున్న రేషన్ కార్డ్ దరఖాస్తుల కార్యక్రమంలో ఆకస్మికంగా పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైనా ప్రతి ఒక్క దరఖాస్తు దారునికి రేషన్ కార్డ్ లభించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి బిల్ కలెక్టర్ ముఖేష్, స్థానిక నాయకులు నెమలి రవి, తండా వాసుగౌడ్, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, ధర్మరాజు, శ్రీనివాస్ రెడ్డి, ఉస్మాన్, పరమేష్ రెడ్డి, గణేష్, శ్రీశైలం, రాపోలు శ్రీనివాస్, మెండ రఘు, శశి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## హాయ్ బుడ్డి ఎగ్జిబిషన్లో ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ 19 రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 (నిజం చెబుతాం)హబ్సిగూడ బ్రాంచ్ గ్లోబల్ ఆర్ట్ వారి హాయ్ బడ్డీ ఎగ్జిబిషన్ ను ఉప్పల్ కార్పోరేటర్ మందముల రజితా పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ పెయింటింగ్స్ ను నిర్వాహుకులతో కలిసి పరిశీలించారు.చిన్నారులు వేసిన పెయింటింగ్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయని, కేవలం చదువు– మార్కులు మీద ఒత్తిడి తెచ్చే ఈ రోజుల్లో.... చిన్నారులు తమ కళను ఇలా ప్రదర్శించడం గొప్ప విషయం అని, ఇలాంటివి మరిన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కార్పోరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.